జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 31 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 296 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పుతిన్ నివాసంపై డ్రోన్ల దాడి

### ఉక్రెయిన్ 91 డ్రోన్లతో దాడి!

మాస్కో, డిసెంబరు 30 (ప్రజాజ్యోతి): డిసెంబర్ 28, 29 తేదీల్లో మాస్కోకు పశ్చిమాన ఉన్న నొవ్‌గోరోడ్ ప్రాంతంలోని పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ 91 లాంగ్ రేంజ్ డ్రోన్లతో దాడికి ప్రయత్నించింది. అయితే రష్యా గగనతల రక్షణ వ్యవస్థలు వాటన్నింటినీ కూల్చివేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఆరోపణలను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఖండించారు. ఇవన్నీ రష్యా

మిగతా12లో..

## టోల్ లేకుండానే సొంత ఊర్లకు!

### సంక్రాంతికి సర్కారు తీపికబురు!!

హైదరాబాద్,డిసెంబరు 30 (ప్రజాజ్యోతి): సాధారణంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు చాలా మంది హైదరాబాద్ లో ఉంటున్నారు. ఏ పండగ వచ్చిన, లాంగ్ వీకెండ్ వచ్చిన కూడా ఉద్యోగులు,

మిగతా 2లో..

# ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి

## చెత్త, కాలుష్య నివారణ అతిపెద్ద టాస్క్

- చెత్త ఏరివేతకు వారికి మూడ్రోజులు స్పెషల్ డ్రైవ్
- ప్లాస్టిక రహిత నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు
- నాలాలు, చెరువుల ఆక్రమణలు కాకుండా చూడాలి
- జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు
- గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్‌కు మారాలి
- జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



హైదరాబాద్, డిసెంబరు 30 (ప్రజాజ్యోతి): ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్త జోనల్ కమిషనర్లతో సమావేశమైన సీఎం.. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో కొత్త జోనల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశర చేశారు. క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే. జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే అని స్పష్టం చేశారు. నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. నెలకు 3 రోజులు పారిశుద్ధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.

మిగతా 2లో..

## బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధాని కన్నుమూత

- ఉక్కు మహిళగా పేరుగాంచిన ఖలీదా జియా
- బంగ్లాలో నెలకొన్న విషాదఛాయలు..



ఢాకా,డిసెంబరు 30 (ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఒక శకానికి ముగింపు పలికింది. దేశ తొలి ప్రధాని.. మూడుసార్లు ప్రధానిగా చేసిన బేగం ఖలీదా జియా ఢాకాలోని ఎవర్ కేర్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. బేగం ఖలీదా జియా మరణంతో బంగ్లాదేశ్ ఒక్కసారిగా మూగబోయింది. ఇక.. బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రను చూసినట్లయితే.. గత కొన్ని దశాబ్దాలుగా ఆ దేశ రాజకీయాలను ప్రధానంగా ఇద్దరు మహిళలు శాసించారు. ఒక వైపు బంగాబందు కుమార్తెగా పేరొందిన షేక్ హసీనా.. మరోవైపు ఉక్కు మహి, ప్రజాస్వామ్య తల్లిగా గుర్తింపు తెచ్చుకున్న బేగం ఖలీదా జియా.. వీరిద్దరి మధ్య జరిగిన రాజకీయ పోటీ, విభేదాలు, ఘర్షణలు, బంగ్లాదేశ్ రాజకీయాలకు దిశానిర్దేశం చేశాయి. బేగం ఖలీదా జియా 1945 ఆగస్టు 15న అప్పటి అవిభక్త బెంగాల్‌లోని జల్పైగురిలో జన్మించారు. ఈ ప్రాంతం ఇప్పుడు భారత్ లో ఉంది. ఆమె కుటుంబం తరువాత బంగ్లాదేశ్‌లోని దినాజ్‌పూర్‌కు వలస వెళ్లి అక్కడే స్థిరపడింది. 1959లో కేవలం 15 ఏళ్ల వయస్సులోనే.. పాకిస్తాన్ సైన్యంలో కెప్టెన్‌గా పనిచేస్తున్న

మిగతా 2లో..

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

- అర్థరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు
- భారీగా తరలివచ్చిన ప్రముఖులు
- సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం

హైదరాబాద్, డిసెంబరు 30 (ప్రజాజ్యోతి): తిరుమలతెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి

మిగతా 2లో..



## మే 4 నుంచి 11 వరకు ఈఏపీసెట్

### మే నెలలోనే ఎడ్‌సెట్ ఐసెట్ లాసెట్ పరీక్షలు ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,డిసెంబరు 30 (ప్రజాజ్యోతి): తెలంగాణలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారికంగా విడుదల చేసింది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ సీట్ల కోసం నిర్వహించే ఈఏపీసెట్‌తో పాటు ఐసెట్, ఈసెట్, లాసెట్ వంటి అన్ని ముఖ్యమైన పరీక్షల

## యూరియా సరఫరా కొనసాగుతోంది

- రైతులు ఆందోళన చెందవద్దు
- 47.68 లక్షల సంచుల యూరియా నిల్వలు
- కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా

హైదరాబాద్,డిసెంబర్ 30(ప్రజాజ్యోతి): జిల్లా కలెక్టర్లతో జరిగిన వీడియోకాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇచ్చిన ఆదేశాలనుసారం అన్ని జిల్లాలలో ఆయా కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా చేపట్టారు. అదేవిధంగా మంత్రి సూచన మేరకు జెడి,ఎడిఎలను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించిన



వ్యవసాయశాఖ డైరెక్టర్, వారు వారికి కేటాయించిన జిల్లాలలో పర్యటించి ప్రత్యక్షంగా యూరియా సరఫరాలను పర్యవేక్షించనున్నారు. రబీ సీజన్‌కు గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి వివిధ రకాల ఎరువులుగా మొత్తం 20.10 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 10.40 లక్షల మెట్రిక్ టన్నుల

## త్వరలో పోలీస్ ఉద్యోగాల నియామకాలు

- తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు
- క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం
- పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం
- ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం
- మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం
- 2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ శివధర్ రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్ 30(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇటీవలి మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా శాంతి భద్రతలు కాపాడి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూశామని డీజీపీ అన్నారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడం లో పోలీసులు సమర్థంగా పనిచేశారని అన్నారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని

మిగతా 2లో..

## జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

- మంత్రి పొంగులేటిని కలిసిన యూనియన్ నేతలు
- అక్రిడిటేషన్ల గడువు మరో 2నెలలు పొడిగింపు

హైదరాబాద్, డిసెంబర్30(ప్రజాజ్యోతి): అక్రిడిటేషన్ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా

మిగతా 12లో..

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

### మరో హిందువు దారుణ హత్య

ఢాకా,డిసెంబర్30(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలు కొనసాగుతున్నాయి. వరుసగా హిందువులే లక్ష్యంగా అక్కడి ముష్కర మూకలు కాల్పులకు తెగిస్తున్నాయి. దీపూచంద్ర దాస్, అమృత్ మండల్ అనే హిందూ యువకుల హత్యోదంతాలు మరవక ముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు. మయమన్‌సింగ్ జిల్లాలోని ఒక కర్మాగారంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న

మిగతా 12లో..

## రేవంత్ రెడ్డి జల ద్రోహి

- నాడు తెలంగాణ ఉద్యమ ద్రోహి
- ఏపీ నల్లమలసాగర్‌తో తీవ్ర అన్యాయం
- రేవంత్ సర్కార్ పట్టించుకోవడం లేదు
- నదీ జలాల్లో దొంగకు తాళమిచ్చిన రేవంత్
- జలదోపిడీ జరుగుతున్నా చలనం రాదా
- బనకచర్లపై ఫైల్లు కదులుతుంటే ఏం చేస్తున్నారు
- బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,డిసెంబరు 30 (ప్రజాజ్యోతి): ఉద్యమ ద్రోహి, జలదోపిడి ద్రోహి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైమాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు తెలంగాణకు ద్రోహి రేవంత్‌రెడ్డినే అని వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..ఏపీ నిర్మిస్తోన్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌కు సీడబ్ల్యూసీ అనుమతి వచ్చిందని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం లేకుండా సీడబ్ల్యూసీ ఎలా అనుమతి ఇస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని ఆక్షేపించారు హరీశ్‌రావు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిసారి బీఆర్ఎస్ నాయకులను విమర్శించడమే సరిపోతోందని విమర్శించారు. నీటి వాటా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర పోతుందా.. నిద్ర పోతున్నట్లు నటిస్తుందా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. తాను ఎటువంటి

మిగతా 12లో..

## తెలంగాణ అసెంబ్లీ బీఆర్ఎస్ లీడర్ల నియామకం

- డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితా, తలసాని
- బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
- ప్రకటన విడుదల చేసిన బీఆర్ఎస్ అగ్రనేత కేసీఆర్

హైదరాబాద్,డిసెంబరు 30(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం,

మిగతా 12లో..

# సంపాదకీయం

## రైతులకు కలిసి రాని కాలం

పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంహారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెల్లించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పుడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్టంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పున కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్టంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కొనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగింది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పుసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లుగా తేలింది. మొత్తంగా పంట ఏదైనా కష్టం తప్పడం లేదు..నష్టం తప్పడం లేదు. పాలకులు మాత్రం మాటలతో సరిపెడుతున్నారు.

## మే 4 నుంచి 11 వరకు ఈఏపీసెట్

మొదటిపేజీ తరువాయి..

తేదీలను ఖరారు చేసింది.ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఈఏపీసెట్ పరీక్షను జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో మే 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్నారు. 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు, మే 9వ తేదీ నుంచి 11 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు.మే 12 వ తేదీన బీఈడీలో ప్రవేశాల కోసం ఎడ్‌సెట్, మే 13, 14 తేదీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం టీజీఐసెట్ పరీక్షని షెడ్యూల్ చేస్తూ ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఇక మే 15న బీఈ, బీటెక్, బీ ఫార్మా కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ ద్వారా వచ్చే వారి కోసం టీజీఈసెట్, మే 18న ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం కోర్సుల కోసం టీజీ లాసెట్, పీజీఎల్ సెట్ పరీక్షలు ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మా, ఎంఆర్క్, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 28 నుంచి 31 వరకు పీజీ ఈసెట్, మే 31 నుంచి జూన్ 3వ తేదీ వరకు పీఈసెట్ పరీక్షలను నిర్వహించనున్నట్టు స్పష్టం చేసింది. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ ఆధారిత (ఆన్‌లైన్) విధానంలోనే నిర్వహించనున్నారు. విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను ప్లాన్ చేసుకునేందుకు ఈ షెడ్యూల్ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఇక ఆయా పరీక్షలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు ఫీజు, సిలబస్ తదితర పూర్తి వివరాలతో కూడిన నోటిఫికేషన్లను సంబంధిత సెట్ కన్వీనర్లు త్వరలోనే వేర్వేరుగా విడుదల చేయనున్నారు. తాజా సమాచారం, అప్లికేషన్ తేదీల కోసం విద్యార్థులు క్రమం తప్పకుండా అధికారిక వెబ్‌సైట్లను సందర్శించాలని ఉన్నత విద్యామండలి సూచించింది.



# త్వరలో పోలీస్ ఉద్యోగాల నియామకాలు



మొదటిపేజీ తరువాయి..

కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్టాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 ? పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 ? పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13? తగ్గిందని, కిడ్నాప్‌లు 10? , వేధింపులు కేసులు 9? తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23? రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు డిజిపి తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

నగరగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా చర్యలు చేపట్టాలి. క్యూర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్ వాహనాలు తీసుకురావాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి. జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు చేపట్టాలి. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు బాధ్యత తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. మంచి



ఫలితాలు రాబట్టాలంటే ..జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని వ్యాఖ్యానించారు. క్యూర్ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని చెప్పుకొచ్చారు. పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన అని తెలిపారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ అని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్‌లదేనని స్పష్టం చేశారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని దిశానిర్దేశంచేశారు.

రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, రోడ్లపై గుంతలు కనిపించొద్దని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలని నిర్దేశించారు. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్యూర్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారని పేర్కొన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వీలైనంత స్పీడ్‌గా రెస్పాన్స్ అవ్వాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించుకోవాలని సూచించారు. అధికారులు అందరూ కలిసి పనిచేస్తేనే నగరం భవిష్యత్ బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధాని కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

జియావుర్ రెహమాన్‌ను ఖలీదా జియా వివాహం చేసుకున్నారు. అప్పట్లో ఖలీదా పూర్తిగా ఇంటికే పరిమితమయ్యారు. ఒక సాధారణ గృహిణిగా అన్ని బాధ్యతలు నిర్వర్తించారు.వారికి ఇద్దరు కుమారులు.. తారిక్ రెహమాన్, అరాఫత్ రెహమాన్ (కోకో)..వారి పెంపకమే ఆమె జీవితంగా సాగింది. అయితే.. జియావుర్ రెహమాన్ జీవితం బంగ్లాదేశ్ చరిత్రలో కీలక మలుపు అని చెప్పవచ్చు. ఆయన 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో కీలక పాత్ర పోషించారు. తర్వాత రాజకీయాల్లోకి వచ్చి 1977లో దేశ అధ్యక్షుడయ్యారు. అంతా సాఫీగా సాగుతున్న సమయంలో.. 1981 మే 30న చిట్టగాంగ్‌లో జరిగిన ఓ సైనిక తిరుగుబాటు ప్రయత్నంలో జియావుర్ రెహమాన్ హత్యకు గురయ్యారు. ఈ సంఘటన ఖలీదా జియా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. భర్త మరణంతో ఆమె ప్రపంచం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అప్పటి వరకు వంటింటికే పరిమితమైన జియా.. భర్త మరణంతో బయటి ప్రపంచాన్ని చూసింది. ఆయన స్థాపించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (%దీపీూ%) కూడా పతన అంచున నిలిచింది. పార్టీ కార్యకర్తల ఒత్తిడి, ప్రజల మద్దతుతో ఖలీదా 1982లో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1984లో %దీపీూ% అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి బంగ్లాదేశ్ సైనిక పాలకుడు హుస్సేన్ మహమ్మద్ ఎర్షాద్‌కు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమానికి ఆమె నాయకత్వం వహించారు. ఎర్షాద్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఖలీదా జియా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేక సార్లు గృహ నిర్బంధానికి గురయ్యారు. అయినప్పటికీ వెనక్కి తగ్గలేదు. చివరకు 1990లో ఎర్షాద్ ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత జరిగిన 1991 సాధారణ ఎన్నికల్లో %దీపీూ% విజయం సాధించడంతో ఖలీదా జియా బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారు. ఆమె తొలి పదవీకాలంలో ఆర్థిక సంస్కరణలు.. ఎగుమతుల పెరుగుదల, తాత్కాలిక ప్రభుత్వ (కేర్‌టేకర్ గవర్నమెంట్) వ్యవస్థ అమలు వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తరువాత కొంతకాలం రాజకీయ ఒడిదుడుకుల తర్వాత 2001లో మళ్లీ అధికారంలోకి వచ్చారు. అయితే, ఈ రెండో పదవీకాలం అవినీతి ఆరోపణలు, కుటుంబ రాజకీయాలు, మత ఛాందసవాదులపై చర్యలు వంటి అంశాలతో తీవ్ర వివాదాలకు లోనైంది.ఇదే సమయంలో షేక్ హసీనా%-%ఖలీదా జియా మధ్య శత్రుత్వం మరింత తీవ్రమైంది. గత మూడు దశాబ్దాలుగా బంగ్లాదేశ్ రాజకీయాలు ఈ ఇద్దరి చుట్టూనే తిరిగాయి. వీరి మధ్య పోరును ప్రజలు బేగంల యుద్ధంగా పిలిచేవారు. తొలుత ఎర్షాద్‌ను కూలదోసేందుకు కలిసి పనిచేసిన ఈ ఇద్దరూ.. తర్వాత తీవ్ర రాజకీయ ప్రత్యర్థులుగా మారిపోయారు. భర్త, తండ్రి హత్యలు, కుటుంబ వారసత్వాలు ఈ వైరాన్ని మరింత పెంచాయి.2008 తర్వాత షేక్ హసీనా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖలీదా జియాపై అనేక అవినీతి కేసులు నమోదయ్యాయి. 2018లో ఆమె జైలుకు వెళ్లారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తర్వాత బెయిల్‌పై విడుదలై గృహ నిర్బంధంలో ఉ



న్నారు. 2024లో విద్యార్థుల ఉద్యమంతో షేక్ హసీనా అధికారాన్ని కోల్పోయిన తర్వాత పరిస్థితులు మారాయి. ఖలీదా జియాపై ఉన్న కేసులు ఎత్తివేశారు. తాత్కాలిక ప్రభుత్వం ఆమెకు %ఎఎక్రూ% భద్రత కల్పించింది. అయితే అప్పటికే ఖలీదా జియా ఆరోగ్యం తీవ్రంగా క్షీణించింది. లివర్ సిర్రోసిస్, కిడ్నీ వైఫల్యం, డయాబెటిస్, గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో ఆమె తీవ్రంగా బాధపడుతున్నారు. వెంటిలేటర్, డయాలసిస్ సహాయంతో చికిత్స పొందినా.. శరీరం చివరకు తట్టుకోలేకపోయింది.ఈ నేపథ్యంలో ఆమె మరణానికి ఐదు రోజుల ముందు.. డిసెంబర్ 25న.. పెద్ద కుమారుడు తారిక్ రెహమాన్ 17 ఏళ్ల ప్రవాస జీవితం తర్వాత లండన్ నుంచి బంగ్లాదేశ్‌కు తిరిగొచ్చాడు. రాజకీయ వేధింపుల కేసులతో 2008 నుంచి విదేశాల్లో ఉన్న తారిక్, అక్కడి నుంచే %దీపీూ%ని నడిపించాడు. అతని రాకకు లక్షలాది మంది మద్దతుదారులు ఘన స్వాగతం పలికారు.

## టోల్ లేకుండానే సొంత ఊర్లకు!

మొదటిపేజీ తరువాయి..

వ్యాపారులు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు ఎక్కువగా ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే.. చాలా మంది ఇటీవల పబ్లిక్ ట్రాన్స్ పోర్టేషన్ లో సీట్లు దొరక్క, తమ పర్సనల్ వాహనాల్లోనే వెళ్లేందుకు ఎక్కువగా ఆసక్తిచూపిస్తున్నారు. దీంతో వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి ఏ పండగ వచ్చిన హైదరాబాద్, విజయ వాడ రూట్ లో భారీగా ట్రాఫిక్ ఏర్పడుతుంది.గంటల కొద్ది ప్రయాణికులు ట్రాఫిక్ జామ్ తో నరకం అనుభవిస్తున్నారు. టోల్ ను వసూలు చేసే సిబ్బంది తక్కువగా ఉండటం, కొన్నిసార్లు సిస్టమ్ లు కూడా మొరాయించిన ఘటనలు ఉన్నాయి.ఈ క్రమంలో ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా.. పండుగ సమయంలో అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై మూడు, నాలుగు రోజుల పాటు టోల్ వసూళ్లను నిలిపివేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యోచిస్తున్నారని సమాచారం. దీనికి సంబంధించి కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (%చీనాూ×%)కు లేఖ రాయాలని నిర్ణయించినట్లు వార్తలువస్తున్నాయి.ముఖ్యంగా.. సంక్రాంతికి పతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్ ప్లాజాల వద్ద భారీగా వాహనలు బారులు తీరి, కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ కూడా కొన్నిసార్లు లక్షల సంఖ్యలో వాహనాలు రావడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఈ క్రమంలో టోల్ వసూళ్ల కోసం వాహనాలను ఆపితే హైవే మొత్తం స్తంభించిపోయే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. అందుకే పండగ సమయంలో టొల్ ఫ్రీ జర్నీ ప్రయాణాలు సాఫీగా సాగుతాయని ప్రభుత్వం భావిస్తుందంట.

## పుతిన్ నివాసంపై డ్రోన్ల దాడి

మొదటిపేజీ తరువాయి..

చెబుతున్న అబద్ధాలేనని ఆయన కొట్టిపడేశారు. ఒకవైపు ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, పుతిన్‌తో తన సంభాషణ ఫలప్రదంగా సాగిందని ట్రంప్ చెప్పారు. 24 గంటల వ్యవధిలోనే పుతిన్‌తో ఆయన రెండుసార్లు మాట్లాడారు. కొన్ని క్లిష్టమైన సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తే శాంతి నెలకొంటుందని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం జెలెన్‌స్కీతోనూ సమావేశమైన ట్రంప్ యుద్ధాన్ని ముగించే ఒప్పందానికి తాము చాలా దగ్గరగా ఉన్నామని పేర్కొనడం గమనార్హం. కాగా, ఉక్రెయిన్‌లోని జపోరిజ్జియా ప్రాంతంపై పూర్తి నియంత్రణ సాధించాలని పుతిన్ తన సైన్యాన్ని ఆదేశించడం గమనార్హం. కాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి పాల్పడిందన్న వార్తలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. సోమవారం ఫ్లోరిడాలోని తన మార్-ఎ-లాగో రిసార్ట్‌లో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సమావేశానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. ఉక్రెయిన్ డ్రోన్ల సమూహం తన నివాసాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు పుతిన్ స్వయంగా తనకు ఫోన్ చేసి చెప్పారని ట్రంప్ వెల్లడించారు."ఈ విషయం నాకు ఎవరు చెప్పారో తెలుసా? ఈ రోజు ఉదయాన్నే అధ్యక్షుడు పుతిన్ స్వయంగా చెప్పారు. తనపై దాడి జరిగిందని ఆయన అన్నారు. ఇది ఏమాత్రం మంచిది కాదు.. నాకు చాలా కోపంగా ఉంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, ఈ దాడి వార్త అబద్ధం అయ్యే అవకాశం కూడా ఉందని ఆయన అంగీకరించారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం వేరని, కానీ ఏకంగా నివాసంపై దాడి చేయడం సరికాదని, ఇలాంటి పనులు చేయడానికి ఇది సరైన సమయం కాదని ట్రంప్ పేర్కొన్నారు.

## యూరియా సరఫరా కొనసాగుతోంది

మొదటిపేజీ తరువాయి..

యూరియా కేటాయించినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుండి అక్టోబర్ నెల నుండి ఇప్పటివరకు రాష్ట్రానికి 5.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, ఇప్పటికే 5.84 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు పేర్కొన్నారు. కేటాయించిన పరిమాణం కంటే 24 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అధికంగా జరిగిందని తెలిపారు. రబీ సీజన్‌లో ఇప్పటివరకు రైతులు 3.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని, ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు, అంటే 47.68 లక్షల సంచులు అందుబాటులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. రబీ సీజన్‌కు అవసరమైనంత యూరియా రాష్ట్రంలో పూర్తిగా అందుబాటులో ఉంది. రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయించిన మేరకు యూరియా సమయానుకూలంగా రాష్ట్రానికి చేరుతోందన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని, భయాందోళనకు గురయి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, అవసరమైన మేరకే రైతులు వినియోగించుకోవాలి అని మంత్రి కోరారు. యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా యూరియా నిల్వల వివరాలను వ్యవసాయ శాఖ విడుదల చేసిందని, అన్ని జిల్లాల్లో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులకు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ & బి) డివిజన్ వారి కార్యాలయం, సిద్దిపేట

ఎన్ఐటి నెం. పిఎ/డిబి/టి1/04/2025-26, తేది: 29.12.2025

సిద్దిపేట జిల్లాలోని 2025-26 సంవత్సరానికి గాను (ఆర్&బి) డివిజన్‌కు సంబంధించిన 02 వార్షిక నిర్వహణ పనులు, అంచనా విలువ: రూ. 6.75 లక్షలు. బిడ్ సమర్పణకు చివరి తేదీ : 05.01.2026న మ. 3.00 గం.లకు. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) డివిజన్, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా, ఫోన్: 9440818096. మరిన్ని వివరములకు www.eprocurement.gov.in వద్ద ఉన్న 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో చూడవచ్చును. ఎస్టీ-1 కోసం కేటాయించిన పనులు లేవు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) డివిజన్, సిద్దిపేట

R.O.No.12769-PP/CL/ADVT/1/2025-26, Date:30.11.2025

# ఆలయాల్లో ఘనంగా ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు

- వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార "కోటి ఫల" దర్శనం - వేద పండితులు చక్రపాణి నరసింహమూర్తి వెల్లడి





**ఖానాపూర్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** హైందవ సాంప్రదాయం ఆధ్యాత్మిక చింతన తో పాటు భక్తి ప్రభావాన్ని పెంచి "కోటి ఫల" దర్శనంగా ఉత్తర ద్వారం ద్వారా భగవంతుని దర్శించుకొనే రోజే ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఏకాదశి ఉత్తర ఏకాదశిగా పేరుందిందని నిర్మల్ జిల్లా వేద పండితులు ఉత్తరవాహిని గౌతమీ నది తీరాన ఖానాపూర్ పట్టణంలో గల శ్రీశ్రీ (శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ పురోహితులు చక్రపాణి నరసింహమూర్తి తెలిపారు.

పరమాత్ముడు ఆషాడ మాసంలో శయనించి పడుకొని కార్తీక మాసంలో పక్కకు జరిగి మార్గశిర మాసంలో మేలుకొని పుష్య మాసంలో అంటే ఏకాదశి రోజు పూర్తిగా పానుపు పై నుండి మేల్కొని లేవడంతో, ముక్కోటి దేవతలు పరమాత్మ దర్శనానికి రావడానికి ఉత్తర ద్వారం తెరిచి ఉండడంవల్ల ఆ మార్గాన్నే దేవతలు మొట్టమొదలు దర్శనం ముక్కోటి దేవతలు ఉత్తర ద్వారం ద్వారా వెళ్ళి పరమాత్మను దర్శించుకోవడం తో ముక్కోటి ఏకాదశి గ వైకుంఠ వాసుడు అయినందున వైకుంఠ ఏకాదశిగా ఉత్తర ద్వారం దర్శనం వల్ల ఉత్తర ఏకాదశిగా మూడు పేర్లు ఈ పర్వదినానికి ఉందని వివరించారు దక్షిణ అంటే జ్ఞానం దక్షిణం అంటే అజ్ఞానం ఉత్తర ద్వారం అనే జ్ఞానంతో పరమాత్మను దర్శించుకుంటే దక్షిణ ద్వారం ద్వారా వెళుతు అజ్ఞానాన్ని తొలగించి కోవడమే ఈ వైకుంఠ ఏకాదశి ముఖ్య ఉద్దేశమని పండితులు నరసింహామూర్తి భక్తులకు వివరించారు సంవత్సరానికి ఒక్కరోజు వచ్చే ఈ పర్వదినాన్ని వైష్ణవ దేవాలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో దర్శించుకోవడం వల్ల మళ్ళీ సంవత్సరం పాటు ఈ పుణ్యఫలం వర్తిస్తుందని నరసింహమూర్తి అన్నారు.

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు దర్శనానికి ముబ్బున బారులు తీరిన భక్తులు :** ప్రత్యేక ధనుర్మాసంలో ముబ్బున పూజలతో కిటకిటలాడుతున్న ఆలయంలో ఏకాదశి రావడంతో లక్ష్మీ వెంకటేశ్వరస్వామిని వందలాదిమంది మహిళ భక్తులు మంగళ హార తులతో ఆహ్వానంపలికారు అనంతరం వేద మంత్రోచ్ఛరణచే ప్రత్యేక అభిషేకం, కోటి తులసి అర్చన పల్లకి సేవ విష్ణు సహస్రనామ, గోవింద నామాల సామూహిక భక్తుల పఠనం భజనల తో పాటు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు భక్తుల ఉపవాసానికి వీలుగా పాయసాన్ని ప్రసాదంగా ఆలయ కమిటీ వితరణ చేసింది. ప్రత్యేక ఉత్తర ద్వార దర్శనానికి అలంకారణతో పాటు ఆలయాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా వసతులను కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న తో పాటు పలువురు సభ్యులు సమకూర్చారు ఉపాలయమైన శ్రీ ప్రసన్న ఆంజనేయ ఆలయంలోనూ భక్తజనం కిటకిటలాడగా ఆలయ అర్చకులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించింది వేద పండితులు చక్రపాణి నరసింహామూర్తి లతో వెంకటేశ్వర ఆలయంలోను పూజల్లో భాగస్వామ్యమై నారు ఉదయం 10:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు విష్ణు సహస్రనామ పారాయణం సామూహికంగా జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ ఆత్మ కమిటీ చైర్మన్ తోటసత్యం డాక్టర్ కిరణ్ కుమార్ తిరుపతి డాక్టర్ రాము హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్ తో పాటు వ%ళి%దలాదిమంది భక్తులు పాల్గొని ఉత్తర ద్వార దర్శనం చేసుకుని పునీతులయ్యారు.

## మేడిగూడ ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ సస్పెన్షన్

- ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి) :** విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం మేడిగూడ ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ ఆర్. స్వర్ణలతను సస్పెండ్ చేస్తూ ఐ టీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఆఫీ సర్ (పీఓ) యువరాజ్ మర్మాట్ ఆదేశాలు జారీ చేశారు. పా ఠశాలలో విద్యార్థులకు అం దించాల్సిన భోజనాన్ని నిర్దేశిత మెనూ ప్రకారం అందించక పోవడం, భోజన నాణ్యత లోపించ డం, కొన్ని సందర్భాల్లో విద్యా ర్థులకు సరిపడ భోజనం ఇవ్వ కపోవడం వంటి అంశాలపై ఉ న్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై నిర్వ హించి న ప్రాథమిక విచారణలో ఆరో పణలు నిజమని తేలినట్లు అ ధికారులు తెలిపారు. అ దేవి ధంగా, పాఠశాల హాజరు పట్టిక లో వాస్తవానికి కంటే ఎక్కువ మంది విద్యార్థుల హాజరును నమోదు చేయడం ద్వారా ప్ర భుత్వ నిధుల దుర్వినియోగా నికి ప్రయత్నించినట్లు కూడా గుర్తించారు. ఈ మొత్తం వ్యవ హారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్న ప్రాజెక్ట్ అధికారి హె డ్‌మాస్టర్ ఆర్. స్వర్ణలతను త క్షణమే సస్పెండ్ చేయాలని ని ర్ణయించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేదని, వి ద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు పోషకాహారం అంది చడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఈ సందర్భంగా పీఓ స్ప ష్టం చేశారు.

## ఆంగ్ల సంవత్సరం వద్దు తెలుగు సంవత్సరం ముద్దు



**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు న్యూ ఇయర్ పేరిట యువత ఆగం కావద్దు అని టీజీవీపీ స్పష్టం చేసింది. న్యూ ఇయర్ వేడుకల పేరిట యువత జరుపుకోవడం మన సంస్కృతి సాంప్రదాయం కాదు, తెలుగు రాష్ట్ర ప్రజలకు ఉగాది నూతన సంవత్సరమని మంగళవారం నిర్మల్ పట్టణ కేంద్రం లో గాంధీ పార్క్ ఎదుట రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ అన్నారు. న్యూ ఇయర్ పేరిట యువత ఖర్చు వృధా చేస్తున్నారని అన్నారు. కేకులు కట్ చేస్తూ కూల్ డ్రింక్స్ మన సాంప్రదాయానికి విరుద్ధంగా నడుచుకుంటున్నారన్నారు. మంగళవారం సమావేశంలో మనకు ఉగాది ముద్దని అన్నారు ఈ కార్యక్రమంలో కరణ్ రాథోడ్, పవర్ ఆత్మారాం,పవర్ నితిన్, ఆడే మిథున్, అర్జున్ జాదవ్, అవిష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా పోలీసు శాఖ వార్షిక ప్రగతి

- జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సమర్థ పనితీరు
- ఆన్‌లైన్ బెట్టింగ్, అక్రమ పశువుల రవాణా ముఠాలపై ఉక్కుపాదం
- వరదలు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన
- సీసీ కెమెరాల విస్తరణతో స్మార్ట్ పోలీసింగ్
- పండుగలు, ఎన్నికలు, జాతరలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ముగిసిన ఏడాది
- గంజాయి సాగు 99 శాతం నిర్మూలన డ్రగ్స్‌పై కఠిన చర్యలు
- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రూ.2.16 కోట్ల విలువైన మొబైల్ ఫోన్ల రికవరీ
- డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాల తగ్గింపునకు చర్యలు
- ప్రజల సహకారంతోనే జిల్లాలో నేరాల నియంత్రణ సాధ్యమైంది
- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ఈ సంవత్సర కాలంలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన శాంతి భద్రతలు, నేర నియంత్రణ, ప్రజా భద్రత చర్యలు మరియు సాధించిన ప్రగతిని ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వార్షిక ప్రెస్‌మీట్ ద్వారా వివరాలను వెల్లడించారు. జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారు. పండుగలు, పంచాయతీ ఎన్నికలు, జాతరలు, భారీ సమావేశాల సమయంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం జరిగింది.జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముఖ్యంగా హత్యలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్, ఆన్‌లైన్ మోసాలు వంటి కేసుల్లో నేరస్తులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.అదే విదంగా పెండింగ్ కేసుల పరిష్కారంలో కూడా గణనీయమైన పురోగతి సాధించాం. మహిళలు, బాలల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది,ఇందుకోసం షీ టీమ్స్ ,ఏహెచ్ టీయూ, భరోసా సెంటర్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమాలు, చేపట్టాం.అదే విదంగా జిల్లా అంబిస్ టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్ దిశగా అడుగులు వేయడం జరిగిందని ,సీసీటీవీ నెట్‌వర్క్, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకున్నాం అన్నారు.జిల్లాలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడం మరియు ప్రజలకు మెరుగైన భద్రత సేవలు అందించడంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అహర్నిశలు కష్టపడి చేసిన సేవలు ఉన్నాయని వారి నిబద్ధతకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.అదే విధంగా జిల్లా ప్రజలు పోలీసులకు అందిస్తున్న సహకారం అభినందనీయం అని భవిష్యత్తులో కూడా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని అన్నారు.

పోలీస్ అక్క కార్యక్రమం మనకి చాలా మంచి పేరు తీసుకు వచ్చింది.శివంగి టీం కూడా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు సాధించింది.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మన నిర్మల్ జిల్లాలో శివంగి దళాన్ని ప్రారంభించడం జరిగింది. శివంగి టీం రెస్క్యూ ఆపరేషన్లు, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో విశేషంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చింది.

బాసర పరిధిలోని తట్టు ప్రాంతాలు, బంగల్ పేట్ చెరువు వంటి ప్రాంతాల్లో వర్షాకాలంలో ఏర్పడే ప్రమాదాలను ముందుగానే గుర్తించి, శివంగి టీంకు చెరువుల్లో కఠినమైన రెస్క్యూ శిక్షణ అందించడం జరిగింది. అలాగే బోరెగావ్ విలేజ్ లో శివంగి టీం నిరంతరం మానిటరింగ్ చేయడంతో ప్రస్తుతం అక్కడ పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా ఉంది. నారీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు సంబంధించిన దయల్స్ అటెండ్ చేయడం, అలాగే విస్తృత స్థాయిలో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో 99 శాతం గంజాయి సాగు పూర్తిగా నిలిచిపోయింది. జిల్లాలో రెండు నెలలు వరదలు సంభవించిన సమయంలో, ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చినా పోలీస్ శాఖ తక్షణమే స్పందించింది. మంచిర్యాల్ చౌరస్తాలో మనిషి మునిగి పోయేంత నీరు చేరిన సందర్భంలో రెండు గంటల పాటు పోలీసులు అక్కడే ఉండి నీటిని తొలగించి ట్రాఫిక్‌ను సకాలంలో పునరుద్ధరించారు. వరదల సమయంలో పశువుల కాపరి చిక్కుకుపో యిన ఘటనలో రెండు రోజుల పాటు శ్రమించి, సురక్షితంగా రక్షించగలిగాం. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు రూ.2.16 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది. చెప్పుకోదగ్గ మరో ముఖ్యమైన విషయం పశువుల అక్రమ రవాణా ముఠాను అరెస్టు చేయడం ద్వారా పశువుల అక్రమ రవాణా పూర్తిగా తగ్గింది.గణేష్ నిమజ్జన బందోబస్తు పూర్తిగా ప్రశాంతంగా, ఎలాంటి లాఠీచార్జ్ లేకుండా విజయవంతంగా ముగిసింది.కమ్యూనిటీ భాగస్వామ్యంలో మహిళలకు సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. గంజాగస్తీ కార్యక్రమంలో భాగంగా రోడ్డు సౌకర్యం లేని గుమ్మన యంగ్లపూర్ గ్రామాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, వాలీబాల్ కిట్లు, రేషన్, దుప్పట్లు పంపిణీ చేశాం. ఇంతకు ముందు నైట్ పెట్రోలింగ్ నిర్మల్, భైంసా పట్టణాలకు మాత్రమే పరిమితమై ఉండేది. ప్రస్తుతం అది ముధోల్, ఖానాపూర్ ప్రాంతాల్లో కూడా ప్రారంభించడంతో దొంగతనాలు గణనీయంగా తగ్గాయి.ట్రాఫిక్, సైబర్ క్రైమ్, ఉమెన్ పోలీస్ స్టేషన్ల కోసం కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను పంపించడం జరిగింది. అది ప్రస్తుతం ఆచరణ దశలో ఉంది.

నమోదైన నేరాలు 2025లో జిల్లాలో 4162 నేరాలు నమోదయ్యాయి,హత్యలు, అత్యాచారాలు, అపహరణలు వంటి తీవ్ర నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేయడం జరిగింది. 2025లో మొత్తం 14 హత్య కేసులు నమోదయ్యాయి. ప్రాపర్టీ కేసులు(దొంగతనాలు) 2025లో 517 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, వాటిలో 149 కేసులు చేధించి రూ. 89,09,510/ విలువైన ఆస్తి రికవరీ చేయడం జరిగింది. రికవరీ 35.20 శాతం.ఎస్సి, ఎస్టీ కేసులు మొత్తం 22 కేసులు నమోదయ్యాయి. ఇసుక అక్రమ రవాణా 71 కేసులు నమోదు చేసి,వాహనాలను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.గేమింగ్ యాక్ట్ 299 కేసులు నమోదు చేసి రూ.8,87,925/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మొత్తం 7908 కేసులు నమోదు చేయగా, ముగ్గురికి జైలు శిక్షలు విధించబడ్డాయి. రోడ్డు ప్రమాదాలు 2025లో 660 మంది రోడ్డు ప్రమాదాల కు గురయ్యారు. ప్రమాదాలు నివారించేందుకు రోడ్ల పై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ ఈ కార్యక్రమంలో భాగంగా 2025లో ఇప్పటివరకు ఎలాంటి గంజాయి కేసులు నమోదు కాలేదు. మాదకద్రవ్యాల నివారణే లక్ష్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. డయల్-100 కాల్ ద్వారా జిల్లాలో ఏ ప్రాంతంనుండైనా నేర సమాచారం అందుకున్న 5 నిమిషాల వ్యవధిలో బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించడం జరిగింది.ఈ సంవత్సరంలో మొత్తం 22,327 డయల్ 100 కాల్స్ స్వీకరించి, తక్షణ చర్యలు చేపట్టాం. ఆపరేషన్ స్మైల్ %ఇ% ముస్కాన్ 2025 సంవత్సరంలో జనవరి, జూలై నెలల్లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్%ఇ% ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహించి 123 మంది పిల్లలను రక్షించి, వారి కుటుంబాలకు అవగాహన కల్పించడం జరిగింది.

గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025 2025 సంవత్సరంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను మూడు దశల్లో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంతో ప్రశాంతంగా ముగించడం జరిగింది.ఎన్నికల నియమావళి ఉల్లంఘనలో భాగంగా 69 మద్యం అక్రమ రవాణాపై కేసులు నమోదు చేసి 1027 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా అక్రమ నగదు తరలింపుపై 13 కేసులు నమోదు చేసి రూ.12,93,700 స్వాధీనం చేసుకొని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) ఉల్లంఘనలపై 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగింది.ఎన్నికల కాలంలో



మొత్తంగా 201 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగింది. సంచలనాత్మక కేసులు భైంసా పోలీస్ స్టేషన్ పరిధిలోని గత ఏడాది కాలంగా మీ సేవా సెంటర్‌లో జోరుగా సాగిన ఆన్లైన్ బెట్టింగ్ వ్యాపారానికి చెక్ పెట్టి సుమారుగా కోటిన్నర విలువ గల ఆస్తుల స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా మత్తు ఇంజెక్షన్లతో గోవులను కబళించిన గ్యాంగ్‌కి చెక్ పెట్టి అంతర్రాష్ట్ర ముఠా ను అరెస్టు చేయడం జరిగింది. సైబర్ నేరాలు 2025లో 52 సైబర్ క్రైమ్ కేసులు నమోదు అయ్యాయని, వాటిలో 30 లక్షలకు పైగా నగదు బాధితులకు తిరిగి అందించామని తెలిపారు. సీఈఐఆర్ ద్వారా మొబైల్ ఫోన్ల రికవరీ 1806 పోయిన మొబైల్ ఫోన్లు గుర్తించి రూ.2.16 కోట్ల విలువైన ఫోన్లు బాదితులకు అందించామని తెలిపారు. బందోబస్తు విఐపి, వివిఐపి పర్యటనలతో పాటు, గణేష్ నవరాత్రులు, రంజాన్,వంటి అన్ని పండుగలు, జాతరల బందోబస్తు కార్యక్రమాలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించబడ్డాయి. సిసి కెమారాలు 2025 సంవత్సరంలో ప్రజల సహకారంతో జిల్లా వ్యాప్తంగా 909 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, జియో-ట్యాగింగ్ చేసి,వాటిని జిల్లా కమాండ్ మరియు కంట్రోల్ సెంటర్ కి అనుసంధానం చేయడం జరిగింది. గ్రీవెన్స్ డే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి గ్రీవెన్స్ డే శ్రీకారం చుట్టి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి చట్ట ప్రకారం న్యాయం చేయడం జరిగింది. భైంసా సబ్ డివిజన్ నుండి ప్రజలు నిర్మల్ రావడం ఇబ్బంది అవుతుంది అనే ఆలోచనతో, ప్రతీ బుధవారం భైంసా క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు తీసుకోవడం జరుగుతుంది. కమ్యూనిటీ పోలీసింగ్ ఈ కార్యక్రమం లో భాగంగా నిరుపేద ఆదివాసీ బిడ్డలకు రేషన్ సరఫరా, యువతను వేరే చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడల వైపు మళ్లించేందుకు వారికి వాలీబాల్ కిట్లను పంపిణీ చేయటం జరిగింది. యాంటీ-ర్యాగింగ్ కార్యక్రమం విద్యాసంస్థల్లో సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులకు యాంటీ-ర్యాగింగ్ చట్టాలు, విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ర్యాగింగ్ నివారణపై విద్యార్థులను చైతన్యపరచడం జరిగింది. పోలీస్ అమర వీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 350 పై చిలుకు మంది పోలీసులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, స్నేహపూర్వక పోలీసు విధానాన్ని అవలంబిస్తూ, జిల్లా పోలీస్ శాఖ బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో, పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజల రక్షణ కోసం అనుక్షణం పనిచేస్తామని తెలుపుతూ జిల్లా ప్రజలకు మా యొక్క నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఈ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ రాజేష్ మీన, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్,ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

## నాగోబా జాతర ఏర్పాట్లు పూ ర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు పొరుగు రాష్ట్రాల నుం చి లక్షలాది మంది భక్తులు తర లివచ్చే చారిత్రక కేస్లాపూర్ నా గోబా జాతరను ఘనంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారుల ను ఆదేశించారు.మంగళవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లోని నాగోబా దేవాలయం ద ర్బార్ సమావేశ మందిరంలో జాతర ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమన్వయ సమావే శం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే జనవరి 18 న మహా పూ జతో జాతర ప్రారంభమవు తుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు మహారా ష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో సం దర్శకులు వస్తారని అంచనా వేస్తూ, భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిం చాలని, దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడా లని అధికారులకు స్పష్టం చేశా రు. తదుపరి సమీక్షా సమావే శం లోగా ఆయా శాఖల అధికా రులు ఏర్పాట్లు పూర్తి చేయాల ని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో హైమాస్ట్ విద్యుత్ దీ పాలు అమర్చాలని, ఆలయా న్ని విద్యుత్ దీపాలతో అలంక రించాలని, పారిశుద్ధ్యంపై ప్ర త్యేక దృష్టి సారించాలని సం బంధిత అధికారులను ఆదే శించారు. రోడ్లు, తాగునీటి సౌ కర్యం, టాయిలెట్లు, అత్యవస ర వసతులకు సంబంధించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడు తూ, నాగోబా జాతరకు వచ్చే గిరిజనులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా పకడ్బందీ గా ఏర్పాట్లు చేస్తామన్నారు. మన రాష్ట్రంతో పాటు మహా రాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తు లు భారీగా వస్తున్నందున ట్రా ఫిక్ అంతరాయం కలగకుండా బారికేడ్లు, గట్టి బందోబస్తు ఏ ర్పాటు చేస్తామని వివరించా రు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్ మాట్లాడు తూ ముత్నూరు, హోర్కాపూర్ తదితర రహదారులను సరి చే యాలని, అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చే యాలని కోరారు. అంతకు ముందు కలెక్టర్, ఎస్పీ, పీఓలు నాగోబా ఆలయంలో ప్రతిమ ను దర్శించుకుని, ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అనంత రం జాతర ప్రాంగణం, దర్బార్, కోనేరు ప్రాంతాలను కలెక్టర్ ప రిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమా వేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, శిక్షణ ఐపీఎస్ రాహుల్ పంత్, ఆలయ కమిటీ సభ్యు లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి విద్యుత్ సరఫరా కట్ చేసిన విద్యుత్ అధికారులు



**జన్నారం, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జన్నారం మం డల కేంద్రంలోని కేతేశ్వర ఆలయ సమీపంలో ఉన్న ముది రాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయానికి విద్యుత్ సరఫరా కట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న కొం దరు ముదిరాజ్ కులస్తులు ఐదు రోజుల క్రితం విద్యుత్ శాఖ ఏఈ వద్దకు వెళ్లి పెద్దమ్మతల్లి ఆలయానికి విద్యుత్ సరఫరాను ఎందుకు నిలిపివేశారని అడగగా విద్యుత్ శాఖ ఏఈ నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నాడని అన్నారు. గత 20 సంవత్సరాలుగా పెద్దమ్మ తల్లి దేవాలయంలో విద్యుత్ సరఫరా ఉందని అలాంటిది ఇప్పుడు విద్యుత్ సరఫరాను ఎందుకు నిలిపివేశారు అని ప్రశ్నించారు. పెద్దమ్మ తల్లి దేవాలయంలో తిరిగి విద్యుత్తు పునర్దించకపోతే ముదిరాజు కులస్తులంతా కలిసి సబ్ స్టేషన్ ను ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిని నరసయ్య, ఉపాధ్యక్షులు మ్యాకల కిరణ్, సభ్యులు బోయిన శేఖర్, బోయిని సాయి, జంగ తిరుపతి, ఐలవేని కిరణ్, జె. తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన

**నిర్మల్, డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవోలో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవోలో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్‌కు సంబంధించి, జీవోలో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు.ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్‌కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనుక ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవోలో పొందుపర్చాలని కోరారు. వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవోలో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె.శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష,



ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

**టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం :** జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని, కొరత ఉన్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పలుచోట్ల రైతులు యూరియా కోసం బారులు తీరి ఇబ్బందులు పడుతున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు.రైతులు ప్రస్తుత పంటకు కావాల్సినంత యూరియా



తీసుకోవచ్చని, కొరత వస్తుందేమోనని ఆందోళన పడవద్దు అన్నారు.జిల్లాలో ఇప్పటిదాకా 5816 మెట్రిక్ టన్నుల యూరియా అందించగా,ఇంకా 8124 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. పిఎసిఎస్ కేంద్రాలతో పాటు అగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లోనూ యూరియా అందుబాటులో ఉందన్నారు.గద్వాల మండల పిఎసిఎస్ కేంద్రం వద్ద రైతులు ఎక్కువగా లైన్ లో ఉంటుండడంతో పాత బస్టాండు,మార్కెట్ యార్డులో ఉన్న అగ్రోస్ కేంద్రాల వద్ద కూడా యూరియా తీసుకోవచ్చు అన్నారు. రైతులు యూరియా తీసుకునేందుకు వచ్చేటప్పుడు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకొని రావాలన్నారు.యూరియా కొనుగోలులో ఎలాంటి సమస్యలు ఎదురైనా రైతులు సంబంధిత మండల వ్యవసాయాధికారులను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆలయాల వద్ద భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి

**- ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు పనితీరుపై సూచనలు ం**

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు జిల్లాలోని



పలుచోట్ల ఆలయాలను సందర్శించి, ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పరిశీలించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ సూచనలు జారీ చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన నియంత్రణ చేపట్టాలని ప్రత్యేకంగా ఆదేశించారు.
భక్తులు ప్రశాంతంగా, సురక్షితంగా స్వామివారి దర్శనం చేసుకునేలా జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఎస్పీ తెలిపారు.

## కోదండాపూర్ నూతన ఎస్సైగా సబ్బిరెడ్డి తరుణ్ కుమార్ రెడ్డి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 30: జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం కోదండాపూర్ పోలీస్ స్టేషన్ నందు మంగళవారం రోజున




నూతన ఎస్.ఐ గా సబ్బిరెడ్డి తరుణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.ఎస్సై మాట్లాడుతూ.. నేను ఈరోజు నుండి పోలీస్ స్టేషన్ కి వస్తున్న ప్రతి ఒక్కరికి రాజ్యాంగబద్ధంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని మాట్లాడడం జరిగిం.

## విలేకరి ఔదార్యం తప్పిన ప్రాణాపాయం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి): రోడ్డుపై ఉన్న గుంతను తప్పించబోయి మోటార్ పై బైక్ అదుపు తప్పి తలకు తీవ్రగాయంతో ఉన్న సుభాష్ (40) ఓ పత్రిక విలేఖరి బాలరాజ్ స్పందించి 108 రప్పించి మక్తల్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కై జిల్లా ఆస్పత్రిక తరలించడంతో ప్రాణాపాయ స్థితి నుండి బయట పడిన సంఘటన మంగళవారం రోజు మధ్యాహ్నం



మక్తల్ పరిసరాల్లో కాటమిల్లు దగ్గర చోటు చేసుకుంది. ఉట్కూరు మండలం తిప్రాస్ పల్లి చెందిన సుబాష్ సైకిల్ మోటర్ పై మక్తల్కు వస్తుండగా కాటన్ మిల్లు దగ్గర రోడ్డు పై ఉన్న గుంతలను దప్పించ బోయి అదుపు తప్పి తలకు తీవ్రంగామైస్మృహలేక పోవడం గమనించిన విలేకరి బాలరాజ్ 108 కి ఫోన్ చేసి రప్పించి ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించి పరిస్థితి విషమించిందని డాక్టర్ చెప్పడంతో మెరుగైన వైద్యంకై జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయడంతో ప్రాణాపాయం తప్పిందని డాక్టర్లు తెలిపారు.

## శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**-ఉత్తర ద్వారంలో శ్రీమహావిష్ణు భక్తులకు దర్శనం**

**-వందలాది భక్తులతో కిటకిటలాడిన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయం**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి): ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర దారంలో శ్రీ మహావిష్ణు అవతారంలో జనార్ధన స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మారుతి నగర్ కాలనీలో కేంద్రంలో ఎంతో విశిష్టత గల ఆలయాలు ఎన్నో ఉన్నాయని అందులో శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం ఉ ందని,ఇక్కడ శ్రీమహావిష్ణువు కొలువై ఉ న్నాడని ఈ ప్రాంతంలో నా చిన్నతనంలో ఇక్కడ ఎన్నోసార్లు వచ్చినా అంతగా తెలియలేదని కానీ ఇంత విశిష్టత గల ఆలయాన్ని అభివృద్ధిపరిచి ఆలయ చరితాన్ని కానీ ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించాలన్న ఆలోచనను మెచ్చుకోవచ్చని మంత్రి అన్నారు. వచ్చే సంవత్సరంలో శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి నగరేశ్వరునికి, జనార్ధన స్వామికి పంచామృతాభిషేకంతో పాటు శ్రీమహావిష్ణు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసి మహా మంగళహారతి ఇచ్చారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఉత్తర ద్వారంలో శ్రీ మహావిష్ణువుకి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు తెల్లవారుజాము నుండి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి శ్రీ మహావిష్ణును దర్శనం చేసుకుంటున్నారు.







కాకతీయుల కాలంనాటి అతి పురాతనమైన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో భక్తులచే జనార్ధన స్వామిగా పిలవబడే స్వామి వారు నేడు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీమహావిష్ణు అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా అర్చకులు విద్యాసాగర్ రావు,సుదర్శన్ తెల్లవారుజామున నగరేశ్వరునికి, జనార్ధన స్వామికి పంచామృతాభిషేకంతో పాటు శ్రీమహావిష్ణు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసి మహా మంగళహారతి ఇచ్చారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఉత్తర ద్వారంలో శ్రీ మహావిష్ణువుకి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు తెల్లవారుజాము నుండి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి శ్రీ మహావిష్ణును దర్శనం చేసుకుంటున్నారు. గత సంవత్సరం నుండి ఈ ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించడంతో ఆలయానికి పూర్వ వైభవం వచ్చిందని ఈ ప్రాంతంలో ఇంత విశిష్టత గల ఆలయం ఉండడం ఈ రోజు శ్రీమహావిష్ణువు దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మఖ్తల్ పట్టణ ఏకాదశి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఆలయాలను అందరూ కలిసికట్టుగా శ్రమించి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్ట సురేష్, కోళ్ల వెంకటేష్, వాకిటి శ్యామ్, కావాలి ఆశప్ప, గుడెబల్లూరు నాగరాజ్, బోయ వెంకటేష్, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.-ఉత్తర ద్వారంలో శ్రీమహావిష్ణు భక్తులకు దర్శనం
-వందలాది భక్తులతో కిటకిటలాడిన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయం
మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి): ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర దారంలో శ్రీ మహావిష్ణు అవతారంలో జనార్ధన స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మారుతి నగర్ కాలనీలో కాకతీయుల కాలంనాటి అతి పురాతనమైన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో భక్తులచే జనార్ధన స్వామిగా పిలవబడే స్వామి వారు నేడు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీమహావిష్ణు అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా అర్చకులు విద్యాసాగర్ రావు,సుదర్శన్ తెల్లవారుజామున గత సంవత్సరం నుండి ఈ ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించడంతో ఆలయానికి పూర్వ వైభవం వచ్చిందని ఈ ప్రాంతంలో ఇంత విశిష్టత గల ఆలయం ఉ ండడం ఈ రోజు శ్రీమహావిష్ణువు దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మఖ్తల్ పట్టణ కేంద్రంలో ఎంతో విశిష్టత గల ఆలయాలు ఎన్నో ఉన్నాయని అందులో శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం ఉ ందని,ఇక్కడ శ్రీమహావిష్ణువు కొలువై ఉ న్నాడని ఈ ప్రాంతంలో నా చిన్నతనంలో ఇక్కడ ఎన్నోసార్లు వచ్చినా అంతగా తెలియలేదని కానీ ఇంత విశిష్టత గల ఆలయాన్ని అభివృద్ధిపరిచి ఆలయ చరితాన్ని కానీ ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించాలన్న ఆలోచనను మెచ్చుకోవచ్చని మంత్రి అన్నారు. వచ్చే సంవత్సరంలో శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఆలయాలను అందరూ కలిసికట్టుగా శ్రమించి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్ట సురేష్, కోళ్ల వెంకటేష్, వాకిటి శ్యామ్, కావాలి ఆశప్ప, గుడెబల్లూరు నాగరాజ్, బోయ వెంకటేష్, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఉపాధ్యాయునికి,విద్యార్థి బంధం రైతుకు – పంటకు ఉన్న బంధంలాంటిది":జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

### గణిత విజ్ఞాన మేళలో ప్రతిభ చూపిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

గద్వాల డిసెంబర్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగుళాంబ గద్వాల్ జిల్లా లోని గద్వాల్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలుర పాఠశాలలో జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్%-%2025 సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత విజ్ఞాన మేళ అందరినీ ఆకట్టుకుంది అని జిల్లా ఎస్పీ అభినందనీయం.నేను నా చిన్నతనంలో ఇలాంటి అవకాశాలు పొందలేకపోయానని ఇప్పుడు అనిపిస్తోంది"అని అన్నారు.అలాగే,"టీచర్‌కు విద్యార్థికి మధ్య ఉ న్న బంధం రైతుకు పంటకు ఉన్న బంధంలాంటిదే.ఉపాధ్యాయులు తలుచుకుంటే ఎవరికైనా మంచి భవిష్యత్తు జెడ్పిహెచ్ఎస్,భూంపురం, నిక్షిత గర్ల్స్ హై స్కూల్,గద్వాల్,నవీన్ జెడ్పిహెచ్ఎస్,రాజోలి,జీవితేష్ జడ్పిహెచ్ఎస్, రామాపురం,చిన్నికృష్ణ జడ్పిహెచ్ఎస్ ధరూర్ ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావుతో పాటు గద్వాల్ టౌ






టి.శ్రీనివాసరావు అన్నారు.ఈ మేళలో జడ్పిహెచ్ఎస్ అమరవాయి పాఠశాల విద్యార్థులు పాల్గొని,గణితానికి సంబంధించిన వినూత్న మోడళ్లు, ప్రాజెక్టులతో తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ విద్యార్థులతో నేరుగా మాట్లాడి,వారు రూపొందించిన ప్రతి మోడల్‌పై ప్రశ్నలు అడిగి వారి అవగాహనను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,"ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంత చక్కగా ప్రదర్శించడం నిజంగా ఇవ్వగలరు"అని పేర్కొన్నారు.విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసంపైనా దృష్టి పెట్టి, తల్లిదండ్రులు,గురువులు, ఊరు,జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. మీలో చాలామంది భవిష్యత్తులో ఐఏఎస్,ఐపీఎస్ అధికారులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్%-%2025లో ప్రతిభ కనబరిచి స్టేట్ లెవెల్‌కు ఎంపికైన 6 మంది విద్యార్థులు అయిన విజయలక్ష్మి జడ్పిహెచ్ఎస్,తనగల,బి. సురేంద్ర న్ ఎస్.ఐ.కళ్యాణ్ కుమార్,గద్వాల్ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ బాలచంద్రుడు,ప్రభుత్వ బాలుర హై స్కూల్ హెడ్ మాస్టర్ రేణుకాదేవి,టి.ఎమ్.ఎఎఫ్.అధ్యక్షుడు బసవరాజు,టి.ఎమ్.ఎఎఫ్. ప్రధాన కార్యదర్శి అనిత,టి.ఎమ్.ఎఎఫ్.గౌరవ అధ్యక్షులు,గెజిటెడ్ హెడ్ మాస్టర్లు వరద సుందర్ రెడ్డి-ధర్మవరం,వి.నరేష్ అమరవాయి,జగదీశ్వర్ రెడ్డి-వెలుగొండ ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వందర్ గుట్ట తండా సర్పంచ్ రేణుక బాలు నాయక్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 30( ప్రజా జ్యోతి) గతవారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ రేణుక బాలు నాయక్, నారాయణపేట మండలం వందర్ గుట్ట తండా ,సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇండిపెండెంట్గా నిలబడ్డ రేణుక బాలు నాయక్ ఎన్నికల సందర్భంగా గ్రామంలో నీ ఆడపిల్లలు కాన్పు అయితే ఆడపిల్ల పుడితే 2000 చొప్పున, మగపిల్లాడు పుడితే 1000 రూపాయలు చొప్పున ఇస్తానని ఎన్నికల సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది, అనుకున్నట్టుగానే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో, రేణుక బాలు నాయక్ విజయం సాధించడం జరిగింది, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, వదర్ కుంట తండా గ్రామానికి చెందిన సంగీత %ఓ%బాలు ఈరోజు నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ జరిగింది, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆపక్ పల్లి దగ్గర ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, రేణుక బాలు నాయక్ దంపతులకు బాబు జన్మించడం జరిగింది , విషయం తెలుసుకున్న, సర్పంచ్ రేణుక బాలు నాయక్ , సంగీత బాలు నాయక్,దంపతులకు 1000 రూపాయల నగదును అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ప్రజలు సర్పంచ్ రేణుక బాలునాయక్ ఇచ్చిన మాట ప్రకారం నిలబడ్డందుకు, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, భవిష్యత్తులో ఇలాగే సర్పంచిగా కొనసాగాలని గ్రామాన్ని అభివృద్ధి దిశ వైపు పయనించాలని, వారిని కోరారు అలాగే గ్రామ ప్రజలు యువత, సర్పంచును ప్రత్యేకంగా అభినందిస్తున్నారు గెలిచిన తర్వాత మాట తప్పే నాయకులు ఉన్న ఈ రోజుల్లో చెప్పిన మాట ప్రకారం మాట ఇచ్చిన నిలబెట్టుకున్నందుకు సర్పంచుకు అభినందిస్తున్నారు గ్రామ ప్రజలు, యువత, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్, గ్రామ యువకులు, గణేష్ నాయక్, చంద్య నాయక్, నరసింహ నాయక్ బలరాం నాయక్, వంగూరు నాయకులు పాల్గొన్నారు



## "కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తాం" టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ వైస్ చైర్మన్ లింగంనాయక్

మహబూబ్‌నగర్ డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తామని టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ లింగంనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ హెూదాను అప్పగించినందుకు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర




ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితర నేతలకు లింగంనాయక్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పది జిల్లాల్లో ఆదివాసీ కాంగ్రెస్ శిక్షణా కార్యక్రమాలకు కోఆర్డినేటర్‌గా పనిచేసిన అనుభవాన్ని వినియోగించి, గిరిజన తండాల్లో పార్టీని మరింత పటిష్టం చేసే విధంగా కార్యక్రమాలు రూపుదిద్దుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనులకు చేరవేసే దిశగా చురుకైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఆనంతరం లింగంనాయక్‌ను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, శేఖర్ నాయక్, ప్రవీణ్ కుమార్, రాములు నాయక్, చందర్ నాయక్, రవి నాయక్, తులసిరామ్ నాయక్, రాము నాయక్, యాదగిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు విక్రయం నిషేధం - నిర్ణీత సమయానికే షాపులు మూసివేయాలి - నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు మద్యం దుకాణ యజమానులకు పోలీసుల స్పష్టమైన సూచనలు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు మంగళవారం మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్, టూటౌ న్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మద్యం దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మైనర్లకు మద్యం





విక్రయం పూర్తిగా నిషేధితమని, ప్రభుత్వం నిర్ణయించిన సమయానికే మద్యం దుకాణాలను మూసివేయాలని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం వేడుకల పేరిట చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మద్యం సేవించి శాంతిభద్రతలకు భంగం కలిగించే ఘటనలు చోటుచేసుకుంటే సంబంధిత దుకాణ యజమానుల పైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాల వద్ద గుంపులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖతో సమన్వయం పాటిస్తూ బాధ్యతాయుతంగా నిబంధనలు అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ విజయ్ భాస్కర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పూడూరు గ్రామ సర్పంచ్ నీ సన్మానించిన

**డాక్టర్ ప్రేమ్ కుమార్**

**సర్పంచ్ లు గ్రామాలను ప్రగతి పథంలో నడిపించండీ**

గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 30: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లు అందరూ గ్రామ అభివృద్ధి కి పాటుపడాలని సామాజిక విప్లవ కారుడు



డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.మంగళవారం రోజున పూడూరు గ్రామ సర్పంచ్ బుజ్జన్న ను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించిన శు భాకాంక్షలు తెలిపిన అనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..పూడూరు గ్రామ ప్రజలు నిన్ను భారీ మెజార్టీతో గెలిపించడం జరిగింది కాబట్టి నీవు మీ గ్రామన్ని అన్ని విధాలుగా ప్రగతి పథంలో నడిపించి అభివృద్ధికి పాటు పడాలని గ్రామంలో విద్య, వైద్యం అభివృద్ధి పరచే విధంగా ముందుకు కొనసాగాలని గ్రామ సర్పంచ్ బుజ్జన్న ను కోరారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినం

• ప్రత్యేక పూజలు చేసిన గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలను చేశారు. విష్ణుమూర్తి దయతో ప్రజలకు సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించుకున్నామని తెలిపారు. రాయపర్తి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే శక్తులు ప్రసాదించాలని భగవంతుని కోరుకున్నారు. సందర్భంగా భక్తులు తండోప తండాలుగా స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆ భగవంతుని ముక్కోటి ఏకాదశి పుణ్య దినం సందర్భంగా వ్రత కథను అర్చకులు రామకృష్ణ మా చారి భక్తులకు వివరించారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ముక్కోటి ఏకాదశి అన్ని ఏకాదశిలో కెల్లా ముఖ్యమైనదని అన్నారు. ఈరోజు ఉపవాసాలు ఉంటే స్వామివారి కృపాకటాక్షాలు అందజేస్తారని తెలిపారు.



# జీవో 252లో సవరణలు చేయండి

మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు.

వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యారి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం : జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

## నేడే వీరభద్రుని హుండీ లెక్కింపు

**భీమదేవరపల్లి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి హుండీ బుధవారం లెక్కింపు చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పి.కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఉత్సవంతులు పాల్గొనాలని కోరారు.

## పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

• టిఆర్పిఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్



**శాయంపేట డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలో నూతనంగా గెలిచిన పద్మశాలి సర్పంచులు, వార్డు సభ్యులకు సంఘం ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వావిలాల వేణుగోపాల ప్రసాద్, కందగట్ల ప్రకాష్, కోశాధికారి రంగు శ్రీధర్, నాయకులు జలంధర్, మాచర్ల రవి, వావిలాల రాజేందర్, బాసని లక్ష్మీనారాయణ, సదాశివుడు, గుండా రమేష్, దాసరి కుమారస్వామి, వెంకటేశ్వర్లు, బడుగు రవీందర్, అశోక్, భాను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామాలయంలో ముక్కోటీ ఏకాదశి వేడుకలు



**కాళేశ్వరం డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రంమైన శ్రీ కాళేశ్వరాముక్తీశ్వరా స్వామి వారి ఆలయ అను బంధ దేవాలయం మైన శ్రీ రామాలయంలో మంగళవారం ఉదయం 5:30 గంటల నుండి ఉత్తర ద్వారం ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. స్వామి వారి ఆలయానికి పూలదండలతో ఘనంగా అలంకరించారు. ముందుగా గరుడ వాహనం పై సీత సమేత రామచంద్ర స్వామి వారి ఉత్సవ మూర్తులకు తిరుప్పావై సేవ చతుర్వేదా పారాయణం, విశేష పూజలు నిర్వహించి ముక్కోటీ వైకుంఠ ఏకాదశి హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్ ఆలయ సిబ్బంది, గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సర్వసభ్య సమావేశం



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయ భవనంలోని (కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్), సుబేదారిలో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్, రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనాంట్ మరియు రక్తదాన ఉద్యమ పితామహులు (ఫాదర్ అఫ్ బ్లడ్ దొనొర్స్) కార్ల్ ల్యాండ్‌స్టైనర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా 2022-23, 2023-24 మరియు 2024-25 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక నివేదికలు, ఆడిటెడ్ అకౌంట్లు, అలాగే రాబోయే సంవత్సరానికి ఆదాయ-వ్యయ అంచనాలను సర్వసభ్యులకు వివరించారు. ఈ వార్షిక నివేదికను సోదా రామకృష్ణ ప్రతిపాదించగా, మండల పరశు రాములు బలపరిచారు. అలాగే 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బండి సారంగపాణి ప్రతిపాదించగా, ఓరుగంటి లైలా బలపరిచారు. ఇందుకు సమావేశానికి హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీకి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ కు పాలకవర్గ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సొసైటీ సేవాతత్పరతతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్థ అని, ప్రస్తుత పాలకవర్గం అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిందని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు రెడ్ క్రాస్ సొసైటీకి అందిస్తానని హామీ ఇచ్చారు. శాశ్వత సభ్యులు మరింత ఉత్సాహంగా రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. అనంతరం రెడ్ క్రాస్ ప్యాట్రన్లను జిల్లా కలెక్టర్ మరియు పాలకవర్గ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్వ సభ్య సమావేశానికి వచ్చిన పాటర్న్లు, జీవితకాలసభ్యులకు పాలకవర్గం కృత్జతలు తెలిపారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా.మాగంటి శేషు మాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డా.కె.సుధాకర్ రెడ్డి, డా.సిహెచ్. సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ల రమణారెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ మరియు అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, డీటీఓ ఎ.శ్రీనివాస్ కుమార్, టీజీవో ఏ.జగన్మోహన్ రావు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, టీఎన్జీవో రాజేందర్, సోమన్న, రెడ్ క్రాస్ ప్యాట్రన్లు పొన్నాల రామ్ మోహన్, రావుల అనిల్ కుమార్, గండ్ర నరోత్తమ్ రెడ్డి, జి. వెంకట్ నారాయణ, శాశ్వత సభ్యులు నడెం శాంతి కుమార్, బోడ డిన్న, కుసుమ శ్యామ్ సుందర్, నేహాల్, యాకుబ్ రెడ్డి,మండల పరుశరాములు, కార్పొరేటర్ : మానస రాంప్రసాద్, తాడిశెట్టి విద్యాసాగర్, జి. రవీందర్, గోపాల్, పి. శ్రీనివాస్, ట్రాన్సజెండర్ స్టేట్ ప్రెసిడెంట్ : లైలా, గుంటి స్వప్న, పూర్ణిమ రెడ్డి, రేష్మ, మరియు రెడ్ క్రాస్ సిబ్బంది, జీవితకాల సభ్యులు పాల్గొన్నారు.



## ఇనుప రాతి గుట్టలను ప్రభుత్వం పరిరక్షించాలి

• ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు



**ఎల్కతుర్తి డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం దామెర శివారు అనుకొని చుట్టూ నాలుగు మండలాలకు విస్తరిస్తూ సుమారు నాలుగువేల ఎకరాలకు పైగా ఉన్న ఇనుపరాతి గుట్టలుగా పేరుగాంచిన అటవీ ప్రాంతాన్ని పట్టాల పేరుతో బహుళ జాతి కంపెనీలు కబ్జా చేస్తున్నాయని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఒక ప్రకటన ద్వారా తీవ్రంగా విమర్శించారు. ఇటీవలే బహుళ జాతి సంస్థలకు సంబంధించిన కొందరు వ్యక్తులు ఇరపరాతి గుట్టలోని కొంత భూమిని చదును చేస్తూ అటవీ సంపదను విలువైన చెట్లను నరికి వేస్తూ రోడ్డు వేస్తున్నారు దీనిపై అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇనుపరాతి గుట్టల్లో మైనింగ్ కోసం బహుళ జాతి సంస్థలు ప్రయత్నించగా స్థానిక ప్రజా తిరుగుబాటుతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ ఫారెస్ట్ ఏరియాలోనే ఏకో టూరిజం పార్కు ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో పట్టాల పేరుతో బహుళ జాతి సంస్థలు అటవీ ప్రాంతాన్ని సంపదను ధ్వంసం చేయడం అనేక అనుమానాలకు తావితీస్తుందన్నారు. ఇనపరాతి గుట్టల్లో ఎన్నో విలువైన మొక్కలు మెడిసిన్ ప్లాంట్స్ ఉన్నాయి 100 పైగా పక్షి జాతులు అనేక జీవజాతులు ఈ అటవీ ప్రాంతంలో మనుగడ కొనసాగిస్తున్నాయి. పట్టాల పేరుతో బహుళ జాతీయ కంపెనీలు ఇష్టానుసారంగా చెట్లను తొలగించడం వల్ల అటవీ ఏరియా తగ్గి జీవజాతులకు ముప్పు ఏర్పడుతుంది అని అన్నారు. ప్రభుత్వం అటవీశాఖ తక్షణమే స్పందించి ఇనుపరాతి గుట్టలోని అటవీ ప్రాంతంతో పాటుగా అందులోనే జీవజాతులను పరిరక్షించుకోవడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంది

– వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు,వ్యవసాయ,సహకార, శాఖల అధికారులతో సమీక్ష సమావేశం – వ్యవసాయ,సహకార, శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు





**హన్మకొండ, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సభ్యసాచి గోష్, రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, సహకార, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కార్యచరణ ప్రకారం ప్రణాళికాబద్ధంగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఇందు కొరకు ప్రభుత్వం యూరియా యాప్ రూపొందించి రైతులకు అందుబాటులో ఉంచిందని, పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని పెద్దపల్లి, నల్గొండ, జనగామ, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలను ఎంపిక చేసి మొదటగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా జిల్లాలలో అమలవుతున్న యాప్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని యాప్ పై రైతుల అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీ పై ప్రత్యేక అధికారులను నియమించి యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5770 ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని, యూరియా పంపిణీ, రవాణాపై టాస్క్ ఫోర్స్ బృందాన్ని నియమించి, యూరియా తప్పు త్రోవ పట్టకుండా పర్యవేక్షించాలని తెలిపారు. యూరియా పంపిణీ సమయంలో పట్టాదారు పాసుపుస్తకంలో నమోదైన భూ విస్తీర్ణం ప్రకారం అవసరమైన యూరియా సంబంధిత రైతుకు అందించాలని, అవసరానికి మించి యూరియా పంపిణీ చేయవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, యూరియా యాప్ ద్వారా ఆన్ లైన్ మాత్రమే కాకుండా ఆఫ్ లైన్ లో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా పంపిణీ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ యూరియా పంపిణీ కేంద్రంలో బయట తప్పనిసరిగా కనీసం 3 కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా బుకింగ్ మొబైల్ యాప్ 10 రోజులలో అమలు చేయడం జరుగుతుందని, యాప్ కు సంబంధించిన క్యూఆర్ కోడ్ ను ప్రతి యూరియా పంపిణీ కేంద్రంలో ప్రదర్శించాలని తెలిపారు. పంపిణీ కేంద్రంలో యూరియా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, యూరియా కొరకు వచ్చిన రైతు తిరిగి వెళ్ళకుండా నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి రోజు రైతులకు పంపిణీ చేసిన వివరాలతో పాటు మిగిలి ఉన్న నిల్వలను పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. యూరియా పంపిణీ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని, యూరియా పంపిణీ పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని రైతులకు వ్యవసాయ సాగు కొరకు యూరియా పంపిణీ చేయాలని, టి – పాస్ లో వివరాలు స్పష్టంగా ఉండాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కలుపుకుని జిల్లాలోని దుకాణాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తిలో గ్రామస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు

– సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి




**రాయపర్తి డిసెంబర్ 30, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో రాయపర్తి గ్రామస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించడం జరుగుతున్నదని సర్పంచ్ తెలిపారు. రాయపర్తి మండల కేంద్రము లోని యువకులు క్రీడల్లో రాణించాలని, యువకులలో క్రీడానైపుణ్యం, క్రమశిక్షణ పెరుగాలని రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర భిక్షపతి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది, కావున గ్రామ యువకులు అందరూ టోర్నీలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. రాయపర్తి ప్రీమియర్ లీగ్ మొదటి బహుమతి 5116/- గారె రామస్వామి ఎల్లమ్మ గార్ల స్మారకార్థం ద్వితీయ బహుమతి 2116/- చిధుముల సావిత్రి స్మారకార్థం 1) ఈ ఆటలో పాల్గొనాలనుకునే జట్టు ముందుగా టీం పేర్లు నమోదు చేసుకోవాలి. 2) జట్టులో పాల్గొనేవారు క్రీడాకారుడు రాయపర్తి గ్రామానికి చెందినవారై ఉండాలి. 3) రాయపర్తి గ్రామంలో జీవనోపాధి పొందడం కోసం మన గ్రామంలో ఉంటున్న వాళ్లకు కూడా అవకాశం ఉంటుంది. 4) ఈ క్రీడలో పాల్గొనడానికి ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు. 5) ఒక జట్టులో ఆడిన సభ్యుడు ఇంకో జట్టులో ఆడడానికి అవకాశం లేదు. 6) ముందుగానే టీం పేర్లు రిజిస్టర్ చేసుకోవాలి. 7) మనకు వచ్చిన టీములను కెప్టెన్స్ ముందు డ్రా తీసి ఆడిపించడం జరుగుతుంది. 8) క్రీడలలో పాల్గొన్న జట్టు ఓడిపోతే మరల ఆ జట్టుకు అవకాశం ఉండదు. 9) జనవరి 9 వ తారీకు లోపు జట్టు పేర్లు రిజిస్టర్ చేసుకోవాలి. 10) ఎవరి బ్యాట్ వారిదే.

## మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

– కొండూరు గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

– సర్పంచ్ రాయిని యాకన్నా



**రాయపర్తి డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామపంచా యతీ కార్యాలయం లో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కొండూరు గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న పాల్గొని గ్రామంలోని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. మహిళల సంక్షేమం,గౌరవం మరియు పేదల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ప్రతి ఇంటికి చేరేలా గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు,గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ బషీరా బేగం-యూసుఫ్ ఖాన్ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్స్ పోలె రాజు, బక్క రోజా,ప్రశాంత్,కొమ్ము ప్రకాష్,జక్కుల రేణుక ,రాజు,గజ్జి రాజేశ్వరి, రాజుగ్రామ మహిళా సంఘాల లు కర్ర కరుణ శ్రీ, సాయిని సుచరిత గ్రామ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజుగ్రామ పార్టీ నాయకులు పంతంగి యాకయ్య, పోర్ల ఉప్పలయ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిర్ర మల్లయ్యను పరామర్శించి 5 ఆర్థిక సహాయం

**రాయపర్తి డిసెంబర్ 30 ప్రజాజ్యోతి :** చిర్ర మల్లయ్యను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన చిర్ర మల్లయ్య పక్షవాతంతో ఏంజిఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి**



## ఎస్సారెస్పీ కాల్వద్వారా నిరంతరాయంగా యాసంగి పంటకు నీళ్ళివ్వాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, డిసెంబర్ 30,(ప్రజా జ్యోతి):
యాసంగి పంటకు రైతాంగానికి ఎస్సారెస్పీ ద్వారా వారబంది పద్ధతి కాకుండా ఒక నెల రోజులు నిరంతరాయంగా నీళ్లు విడుదల చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయం అయిన విలేకరులతో మాట్లాడుతూ...చివరి ఆయకట్టు వరకు నిరందాలి అంటే వెంటనే అధికారులతో స్థానిక ఎమ్మెల్యే సామెల్ మాట్లాడి నిరంతరం నీళ్ళిచ్చి



పంటలు పండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మొదటి రోజు నుండే వారబంది పద్ధతి లో విడుదల చేస్తే చివరి కాల్వ దాకా నీరు వెళ్ళదని,ఎంతో మంది రైతాంగం ఎలాంటి ఆధారం లేకుండా పూర్తిగా కాల్వ మీద ఆధారపడే పంట పొలాలు సేద్యం చేశారని, కాల్వ మీద ఆధారపడి పంటలకు ఒక నెల రోజులైనా నిరంతరం నీళ్లు విడుదల చేసిన తరువాత వారబంది ఇస్తే పంటలు ఎండిపోకుండా చేతికోస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సన్న ధాన్యం ఖరీదు చేసిన ప్రభుత్వం నెల రోజులు దాటినా రైతంగానికి బోనస్ డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. బోనస్ సకాలంలో చెల్లించి రైతులును ఆదుకోవాలని కోరారు.ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ లు కొండగడుపుల నాగయ్య,గుగులోతు వీరోజీ, నాయకులు గోపగాని వెంకన్న,అఖిల్ పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

### నాంపల్లి ఎస్సై కె లింగారెడ్డి వెల్లడి

నాంపల్లి: డిసెంబర్,30(ప్రజా జ్యోతి):
నూతన సంవత్సర వేడుకలను నాంపల్లి మండల ప్రజలు అర్ధరాత్రి గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నాంపల్లి ఎస్సై కె. లింగారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రోడ్లపై కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీ




నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలు ఏర్పాటు చేయడం, డీజేలు భారీ సౌండ్ బాక్స్ లతో శబ్ద చేయడం, వేడుకల సందర్భంగా రోడ్లపై వాహనాలు వేగంగా నడిపి సమాదాలకు గురికాకూడదని తెలిపారు. వాహనాలు నెమ్మదిగా నడపాలి. మద్యం తాగి వాహనాలు నడపకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కేసు నమోదు చేస్తామని తెలిపారు.అలాగే కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చేపడితే సంబంధించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆరోజు రాత్రి మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో కూడా ప్రత్యేకత తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలంతా పోలీసుల సూచనలు పాటించాలన్నారు. కావున ప్రజలందరూ కుటుంబం సభ్యులతో కలిసి ఇంట్లోనే వేడుకలను ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు పిల్లలపైన పర్యవేక్షణ ఉంచాలని ఆయన సూచించారు. నాంపల్లి మండల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజలందరికీ, ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### స్నేహితుల ఆత్మీయుల పలకరింపు

ఆలేరు డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 1996బి97లో చదివిన విద్యార్థులు అందరు కలిసి ఇటీవల స్థానిక ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందిన ఓడిపోయిన అభ్యర్థులను ఆత్మీయంగా పలకరిస్తూ సమ్మేళనం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆనాటి తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ను షారాజీపేట గ్రామం నుండి ఓడిపోయిన కంతి మహేందర్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దూడల శ్రీధర్, భాస్కర్, నాగరాజు, వీరమల్లు ,మహేందర్, శేఖర్ ,రాజ్యలక్ష్మి ,తిరుమల్లు మమత, తదితరులు పాల్గొన్నారు.

### గొలనుకొండ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గా శ్రీనివాస్

ఆలేరు డిసెంబర్ 30( ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గా బీమగని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనరూ. మంగళవారం ఆలేరు ఇందిరా భవనంలో గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి , ఉపసర్పంచ్ యాదగిరి, మాజీ ఎంపిటిసి లక్ష్మీరామయ్య, శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పద్మ అశోక్, అంజిరెడ్డి పాల సొసైటీ చైర్మన్ రాములు, నాయకులు రామకృష్ణారెడ్డి, యాదగిరి, వేణు, నరసయ్య, రవి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సాధికారతకు బాటలు వేసిన దాత

**మహిళా శక్తి భవనానికి 200 గజాల స్థల దానం**

**గ్రామ అభివృద్ధికి ఇంటి స్థలం ఇవ్వడం నాకు సంతోషంగా ఉంది**

**ఘనంగా సన్మానించిన గ్రామస్తులు**

తుంగతుర్తి, డిసెంబర్ 30,(ప్రజా జ్యోతి):
ప్రభుత్వ భవన నిర్మాణం కొరకు గ్రామపంచాయతీ కార్యాలయానికి తన సొంత ఇంటి స్థలాన్ని దానం చేసి గ్రామ భవిష్యత్తుకు బాటలు వేసిన ఆదర్శమూర్తి నీ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో మహిళల సాధికారత లక్ష్యంగా నిర్మించనున్న మహిళా శక్తి భవనం కొరకు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆర్యవైశ్యుడు గుమ్మడవెల్లి సోమన్న సుమారు 200 గజాల తన స్వంత ఇంటి స్థలాన్ని ఉదారంగా దానం చేశారు. మంగళవారం గ్రామస్తుల సమక్షంలో గ్రామ పంచాయతీకి రాత పూర్వకంగా చేసి గ్రామ సర్పంచ్ చిలకల మంజుల వెంకన్నకు అందజేశారు. ఈ సందర్భంగా స్థల దాత గుమ్మడవెల్లి సోమన్న మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి ఇంటి స్థలం ఇవ్వడం



నాకు ఎంతో సంతోషంగా ఉ ఒదన్నారు. మహిళా శక్తి భవనం ద్వారా గ్రామ మహిళలకు ఉ పయోగం కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా దాత ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మహిళా శక్తి భవనం నిర్మాణం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు చిలకల వెంకన్న, మాజీ ఎంపిటిసి కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ చందా వెంకన్న, వార్డు సభ్యులు, యువజన సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి

### నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు: సీఐ నరసింహారావు,ఎస్ఐ క్రాంతి కుమార్

### మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

తుంగతుర్తి, డిసెంబర్ 29,(ప్రజా జ్యోతి):
నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గాని..



నిర్లక్ష్యం వల్ల కుటుంబంలో విషాదాన్ని నింపవద్దని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు,ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మండల వ్యాప్తంగా పగడ్బందీ కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... మధ్య మత్తులో వాహనాలు నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం, నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు పెద్దలు అందరు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తుందని తెలిపారు. మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి మధ్యమత్తుల వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు భయాందోళన కలిగించే క్రాకర్స్ టపాసులు అధిక శబ్దం కలిగిన డీజేలు సౌండ్ సిస్టం వినియోగం పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. ట్రిపుల్ రైటింగ్ చేస్తే వాహనాలు లైసెన్స్ కూడా తొలగించడంతోపాటు శబ్ద కాలుష్యం చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్ బైక్ రేసింగ్ గుంపులుగా రోడ్లపై తిరగడం చేయలేదని స్పష్టం చేశారు. న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట ఆన్లైన్లో అపరిచితులకు బ్యాంకు వివరాలు పిన్ నెంబర్లు ఇవ్వవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్ అధికారులను లేదా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న ముందస్తు చర్యలకు సహకరించి చట్టాన్ని గౌరవిస్తూ నూతన సంవత్సరాన్ని సురక్షితంగా శాంతియుతంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని సీఐ నరసింహారావు,ఎస్సై క్రాంతి కుమార్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ...నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

### కాసుల నరేష్ ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి

ఆలేరు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):
ఎస్ ఎఫ్ ఐ 56 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం లోని ఎస్ ర్ జూనియర్ కళాశాలలో భగత్ సింగ్ ఫోటోకు మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా కాసుల నరేష్ మాట్లాడుతూ ఎస్ ఎఫ్ ఐ అంటే పోరాటాల వేగుచుక్క అని స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాల కోసం 56 సంవత్సరాల నుండి విద్యార్థుల సమస్యల మీద నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ దేశం లో ప్రత్యేక స్థానం పొంది సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ ఎఫ్ ఐ ఘనవిజయం సాధిస్తూ ముందుంటుంది అని ఎంతో మంది రాజకీయ నాయకుల పుట్టినిల్లు ఎస్ ఎఫ్ ఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మామిడాల సంపత్ ,కుమార్, రాజేష్,విక్రమ్ ,రాజు ,వెంకటేష్ ,రామ్ చరణ్,కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతగా పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలి

### ఎన్నికైన ప్రజాప్రతినిధు లకు సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ, డిసెంబర్ 30,( ప్రజాజ్యోతి ):
నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాధ్యతగా పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో సిపిఎం బలపర్చగా గెలుపొందిన సర్పంచులు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులను సన్మానించారు. అనంతరం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఖరీదు గా మారినా ఈ ఎన్నికలో సిపిఎం పార్టీ అభ్యర్థులగా పోరాడి విజయం సాధించడం గొప్ప విషయం అన్నారు. ఎన్నికలో ఎన్ని ఒత్తడిలు వచ్చినా లొంగకుండా పార్టీ, ప్రజల పక్షాన నిలబడడం అభినంద నీయం అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఎర్రజెండా విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలనుచేతన్యవంతులుగా చేయాలన్నారు.ప్రజల్లో మంచిప్రజాప్రతినిధులుగా గుర్తింపుతెచ్చుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, జాటంగి సైదులు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి,అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పర్వదినం

### భక్తులతో పోటెత్తిన వైష్ణవాలయాలు

### భక్తిశ్రద్ధలతో ఉత్తర ద్వార దర్శనం

మిర్యాలగూడ, డిసెంబర్ 30,( ప్రజాజ్యోతి ):
వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నియోజ కవర్గంలోని వైష్ణవ క్షేత్రాలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా కృష్ణ - మూసి నదుల సంగమ క్షేత్రమైన వాడపల్లి, అడవిదేవులపల్లి శివారులోని పంచాయతన ఆలయాల సమాహారం బౌద్ధంపాడు, అన్ని గ్రామాల్లో ఉన్న ఆలయాలు భక్తజనులతో పోటెత్తాయి. యోగనిద్ర నుండి మేల్కొని ఉత్తర ద్వార దర్శనం వొసంగే శ్రీమహావిష్ణువుని తివిలో ముక్కోటి దేవతలు దర్శించుకుంటారన్న ప్రతీతి



ఆనవాయితీగా వస్తుండగా, అందుకు తగ్గట్లుగానే వైష్ణవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయాలకు చేరుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానిక ఈదులగుడ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయము నందు ఉత్తర ద్వార ధర్శనం అంగరంగ వైభవంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శ్రీ గోదా %-% రంగనాథ స్వాములను దర్శించుకున్న భక్తులు, సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించారు. పాల్గొని ఉత్తర ద్వారా ధర్శనం చేసుకొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రములో స్థానిక 4, 5 మరియు 16 వ వార్డుల మాజీ కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, ముదిరెడ్డి నర్సి రెడ్డి,చల్లా నాగమ్మ-వెంకన్న భక్తులు పాల్గొన్నారు.

## ఊరంతా వెదజల్లే పద్ధతిలోనే వరి సాగు...

నిడమానూరు,డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):
కాలానుగుణంగా వ్యవసాయంలో ఎప్పటికప్పుడు అనేక మార్పులు వస్తున్నాయి. ఇటీవలి కాలంలో వరి సాగులో ఖర్చులు పెరగడంతో పాటు కూలీల కొరత తీవ్రంగా ఉంది.



దీంతో విత్తనాలు వేసే దగ్గర నుంచి ఎరువుల వాడకం, కలుపు తీయడం, పంట కోసే వరకు ఒక్కో రైతు ఒక్కో విధంగా వ్యవసాయం చేస్తున్నారు. కానీ నల్లగొండ జిల్లా నిడమానూరు మండలంలోని మార్లగడ్డక్యాంపు గ్రామ రైతులు మాత్రం అందుకు భిన్నం. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మార్లగడ్డక్యాంపు రైతులు వరి సాగు భిన్నంగా చేపట్టారు. దమ్ము చేసిన పొలంలో మొలకెత్తిన వరి విత్తనాలను నేరుగా చల్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా ఊళ్లోని రైతులంతా వెదజల్లే పద్ధతిలోనే వరి సాగు చేస్తున్నారు. రామాపురంలో బోర్లు, బావులు, సాగర్ ఎడమ కాల్వకు అనుబంధంగా నారేళ్లగూడ మేజర్ కాల్వ కింద సాగునీటి సౌకర్యం ఉంది. ఉన్న నీటి వనరులతో ఏకంగా ఆ ఊరంతా దాదాపు 1000 ఎకరాల్లో వెదజల్లే పద్ధతిలోనే వరి సాగు చేస్తున్నారు. ఈ విధానంలో వారం రోజుల ముందుగానే పంట కోతకు వస్తుందని, నారు పెంపకం, నారు పీకడం, నాట్లు వేసే పని ఉండదు కాబట్టి ఎకరానికి సాగు ఖర్చు రూ.2500 నుంచి రూ.3500 వరకు తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. ఈ విధానంలో ఎకరానికి 10 నుంచి 12 కిలోల విత్తనం సరిపోతుంది. ఈ పద్ధతిలో కాండం ధృడంగా పెరుగుతుందని, రైతుకు ఇష్టమైన ఏ రకమైనా సాగు చేసుకోవచ్చని, నీటి యాజమాన్యం కూడా చాలా సులువు అని వ్యవసాయాధికారులు అంటున్నారు.

**రెండున్నల్లోనూ వెదజల్లే పద్ధతిలో.. ఉమ్మడి సావిత్రి, రైతు, రాజన్నగూడెం**

రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేపట్టాను. అది కూడా వెదజల్లే పద్ధతిలో నేరుగా వరి విత్తనాలు చల్లాను. దీంతో విత్తన మోతాదు, నారు పెంచే ఖర్చులు, నాట్లు వేసే ఖర్చులు తగ్గాయి. దాదాపు రూ.4500 వరకు ఆదా అయ్యాయి. కూలీల సమస్య కూడా లేదు.

**వెదజల్లే పద్ధతి చాలా సులువు: నిడమానూరు మండల వ్యవసాయాధికారి ముని కృష్ణ**

రోజురోజుకూ వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు ముందుకు వెళ్లాం. దమ్ము చేసిన తర్వాత నేరుగా పొలంలో విత్తనాలు వెదజల్లడం వలన మొక్క



ధృడంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది. కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చు. భిన్నంగా ఆలోచించిన నిడమానూరు మండలం మార్లగడ్డక్యాంపు గ్రామ రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గి కూలీల కొరత లేదంటున్న అన్నదాతలు పేర్కొంటున్నారు .

## నాంపల్లిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

నాంపల్లి, డిసెంబర్,30(ప్రజా జ్యోతి):
ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం



నాంపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి , వేణుగోపాల స్వామి దేవాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది. ఏకాదశి వేడుకలను తెల్లవారుజామునే మొదలయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతా రామాంజనేయ స్వామిని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. భక్తులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామి ఆశీర్వాదాలు పొందారు.

# చేప పిల్లలను పంపిణీ చేసిన సర్పంచ్

– సుహాసిని నితిన్




**రెంజల్, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో సర్పంచ్ సుహాసిని నితిన్ ఆధ్వర్యంలో చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లో గల కులాల అందరికీ అన్ని రంగాల్లో ముందుంచడానికి కృషిచేస్తుందని ఆమె కొనియాడారు. చేప పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని గంగపుత్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లికొండ సర్పంచ్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి డిసెంబర్ 30** ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తాం: సర్పంచ్, 5వ వార్డు మెంబర్ నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని పల్లికొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన గొల్లపిండి మనీష అశోక్ ను, 5వ వార్డ్ మెంబర్ గా ఎన్నికైన యువ నాయకుడు దొన్కంటి రాజేష్ ను భీంగల్ యూత్ కాంగ్రెస్ క్రియాశీల కార్యవర్గ సభ్యులు రేగుళ్ళ అరుణ్ కుమార్, కంకణాల వంశీకృష్ణ మంగళవారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వార్డు మెంబర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ శివ, భీంగల్ యూత్ కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారి



**రెంజల్, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో 2026 సంవత్సరం కు సంబందించిన నూతన క్యాలెండర్ ను స్థానిక మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పీఆర్టీయూ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి కిషోర్, మండల అసోసియేట్ అధ్యక్షులు తహెర్,మండల మహిళ ఉపాధ్యక్షులు అపర్ణ, సునీల్,కృష్ణ, సాయిబాబా, నాందేవ్,శంకర్, మండల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ పోటీలకు తూంపల్లి క్రీడాకారిణి పల్లవి ఎంపిక



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 30 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం తూంపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారిణి బాదావత్ పల్లవి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికై గ్రామానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ నెల 24 నుంచి 26 వరకు నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్–14 బాలికల హాకీ పోటీల్లో పల్లవి అద్భుతమైన ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ సడక్ నాగేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో తన ఆటతీరుతో ఎంపిక కమిటీని ఆకట్టుకున్న పల్లవి, జూన్ 2 నుంచి 7 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్‌లో జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనుంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఈ స్థాయికి చేరుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తూంపల్లి ప్రభుత్వ పాఠశాల నుంచి జాతీయస్థాయి హాకీ పోటీలకు విద్యార్థిని ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి.రాములు పల్లవిని ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పల్లవికి శిక్షణ అందించిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు. ఈ విజయం గ్రామీణ విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని, క్రీడల ద్వారా కూడా ఉన్నత అవకాశాలు సాధించవచ్చని పలువురు పేర్కొన్నారు.

## రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు




**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)** కోటగిరి మండల్ అంగీర్గా ఫారం దగ్గర రెండు బైకులు డి ఇరువురికి గాయాలు స్థానికులు వెంటనే పొతంగల్ 108 సిబ్బందికి సమాచారం అందించగానే సరియైన సమయంలో వచ్చి అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన బోధన్ ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది. బైకులు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన వారిలో ఇద్దరు యువకులు అయాన్, ఆరిఫ్, నాగ శివప్రసాద్ అనే వ్యక్తికి కుడికాలు తొడ ఎముక విరిగింది. కోటగిరి 108 అంబులెన్స్ సిబ్బంది అయాన్ ఏజ్ (25) యువకుడికి తీసుకురావా 108 సిబ్బంది ఇచ్చిన సమాచారం ప్రకారం తలకి తీవ్రగాయం అయింది. ఏరియా బోధన హాస్పిటల్ కు తరలించారు. ఇందులో పొతంగల్ 108 సిబ్బంది ఇ ఎన్ టి కే నారాయణ పైలెట్ పి అనిల్ మరియు కోటగిరి 108 సిబ్బంది ఈఎంటి శ్రీకాంత్ పైలట్ రాజు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

– కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి




**ఆర్మూర్ డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. భీంగల్, ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాలను కలెక్టర్ మంగళవారం వేర్వేరుగా సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై కమిషనర్లు, ఇతర అధికారులతో సమీక్షలు నిర్వహించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉన్నందున, పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమీక్షా సమావేశాలలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ శైలజ, భీంగల్ మున్సిపల్ కమిషనర్ గంగాధర్, భీంగల్ తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి డిసెంబర్ 30** నిజామాబాద్, భీంగల్ మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. భీంగల్, ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాలను కలెక్టర్ మంగళవారం వేర్వేరుగా సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై కమిషనర్లు, ఇతర అధికారులతో సమీక్షలు నిర్వహించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉన్నందున, పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమీక్షా సమావేశాలలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ శైలజ, భీంగల్ మున్సిపల్ కమిషనర్ గంగాధర్, భీంగల్ తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాం ప్రసాద్‌కు గణిత రత్న అవార్డు ప్రదానం




**కమ్మర్ పల్లి డిసెంబర్ 30,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాం ప్రసాద్ కి గణిత బోధన లో విశేష కృషి , టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారీ , ఎస్ ఎస్ సి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకుగాను తెలంగాణ గణిత ఫోరం నిజామాబాద్ జిల్లా శాఖ చే నిజామాబాద్ జిల్లా విద్యాధికారి అశోక్ చే గణిత రత్నఅవార్డు ప్రధానం చేశారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు సన్మానం



**ఆర్మూర్,డిసెంబర్30(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామ లో నూతనంగా గెలపొందిన సర్పంచ్ అప్పాలా గణేష్, ఉప సర్పంచ్ దార్ల సుశీన్,లను గ్రామ పంచాయతి లో వారిని మాల ఉద్యోగులు టీచర్ ఎస్ మోహన్, జి పి ఓ డి మోహన్,ల తో పాటు గోలి పురుషోత్తం, పతని రాము, ధార్ల టైటస్, గోలి దిలీప్, అభిషేక్,లు కలసి సన్మానం చేసారు.అనంతరం ఎస్సి కాలనిలో నెలకొన్న కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసికెళ్లరు.


## ఎస్‌ఆర్‌నగర్‌లో పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు ఉత్తర ద్వారా దర్శనం



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎర్రగడ్డ(ఎస్ ఆర్ నగర్ )లోని శ్రీ విజయలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనంతో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి పుష్ప దంపతులు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి దంపతులు బాన్స్వాడ నియోజకవర్గంలో పాటు రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## సిరికొండలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు






**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 30 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మందిరం ఆధ్యాత్మిక శోభతో ప్రత్యేకంగా ముస్తాబైంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనానికి బారులు తీరారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వారాన్ని ప్రత్యేకంగా తెరిచారు. ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకుంటే మోక్షప్రాప్తి కలుగుతుందన్న విశ్వాసంతో భక్తులు భక్తిపూర్వకంగా స్వామివారిని దర్శించుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు, వృద్ధులు, యువత భారీగా పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు చేసి మహా నైవేద్యం సమర్పించారు. అనంతరం మహిళలు మంగళారతులతో స్వామివారికి నీరాజనాలు అర్పించడంతో ఆలయ ప్రాంగణం భక్తి భావంతో మార్మోగింది. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఉపవాసాలు, ప్రత్యేక వ్రతాలు పాటిస్తూ స్వామివారి కృప కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ పరిసరాలు ఓం నమో నారాయణాయ నామస్మరణలతో మారుమోగాయి. ఈ వేడుకలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

## వ్యాధుల గుర్తింపులో చురుకైన పశువైద్యాధికారి

– పెద్ద మల్లారెడ్డిలో గొల్ల, కురుమలకు సూచనలు
– మూగజీవాల్లో సీజనల్ వ్యాధులను గుర్తించడంలో దిట్ట
– గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందు తప్పనిసరి



**భిక్కనూరు డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మంగళవారం రోజు మెగా పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో గొల్ల,కురుమలకు సీజనల్ లో వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో మూగజీవులకు నట్టల నివారణ మందు వేయడం జరిగింది. అదేవిధంగా ముందస్తుగా వచ్చే వ్యాధులకు మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగ గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, ఉప సర్పంచ్ చైతన్య రెడ్డి, పశు వైద్య సిబ్బంది, గ్రామంలోని గొల్ల కురుమలు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేంకటేశ్వర స్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

– వైభవంగా వైకుంఠ ఏకాదశి
– ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి




**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 30 :** వేంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ కోదండ రామాయలయంలో ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల ను నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవలో భక్తులతో కలిసి పాల్గొని పల్లకి మోశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర జలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోహా శ్రీ కోదండ రామాలయం,వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు బండ నరేందర్, కంచి మధుసూదన్, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు ఆర్కె శ్రీనివాస్, వంజరి. జయరాజ్ ,మాయ. మల్లేశం, నాయకులు లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి ,మోహన్ నాయక్,శ్రీను నాయక్ ,రంజిత్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు జరుపుకోవాలి

– జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు



**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 30 :** మెదక్ పట్టణంలోని హన్మంత్రావు కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీ మరకత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తన తల్లి గారితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. భక్తులతో కలిసి దర్శనం చేసుకుంటూ, ఆలయ నిర్వాహకులతో మాట్లాడారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రజలంతా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు.


## పాములపర్తి రామాలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు




**మర్కూక్ డిసెంబర్ 30(ప్రజాజ్యోతి )** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి శ్రీ సీతారామ ఆలయంలో మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హరి పంతులు మాట్లాడుతూ, అందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ సీతారామ ఆలయంలో మూలవిరాట్ కు విశేష పూజలు నిర్వహించి పల్లకి సేవతో పాటు విశేష పూజలు నిర్వహించడం జరిగిందని ఉదయం 5 గంటల 30 నిమిషాలకు ఉత్తర ద్వారం గుండా పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే పునర్జన్మ ఉంటది అని సర్వపాపాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సత్య సువార్త చర్చికి సౌండ్ బాక్స్ వితరణ

– సత్య సువార్త చర్చ్ సంఘం అధ్యక్షులు ముక్కిడి దేవిడ్
– ఉపాధ్యక్షులు ఎడమ ప్రశాంత్



**మర్కూక్ డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లి లో గల సత్య సువార్త చర్చ్‌కు రుక్మన్నగారి నరేష్ రెడ్డి మంగళవారం నాడు దాదాపు 20 వేల విలువ గల సౌండ్ బాక్స్ ను అందజేయడం గర్వంగా ఉందని సత్య సువార్త సంఘం అధ్యక్షులు ముక్కిడి దేవిడ్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎర్రవల్లి సత్యసువార్త సంఘం అభివృద్ధికి తోడ్పడిన ఆయన యొక్క విశ్వాసానికి, అపారమైన హృదయానికి, నిస్వార్థమైన సేవాభావానికి సంఘం సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలిపామన్నారు. ప్రభువు ఆయనను, ఆయన కుటుంబాన్ని ఆశీర్వదిస్తారని, ముందు ముందు ఇలాంటి సేవలు మరిన్ని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెుండి భిక్షపతి,చర్చ్ అధ్యక్షుడు ముక్కిడి దేవిడ్,ఉపాధ్యక్షులు ఎడమ ప్రశాంత్, సంఘం కాపరి శాంతమ్మ, నాయకులు చెన్ రాజ్ పాండరి, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, గణేష్, అజ్జు, నర్సింలు, ఎర్రోల బాబు, సుధాకర్, ముక్కిడి దేవెందర్ రావు,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

– ఇదా నీ సంస్కృతి ప్రాశ్చ్య పోకడలు వదిలిపెట్టు
– మన దేశం సమయ వాతావరణముల నూతన సంవత్సరం
– మంచు దేశాలలో ఆకులు రాలే నూతన సంవత్సరం మనకు కాదు
– సాంప్రదాయ బద్ధంగా నవవత్సరం ఉగాది
– తాగుడు తినుడు వెర్రి కేకల కాలం కాదు నవ సంవత్సరం
– మనను మనం మోసగించుకోవడండిసెంబర్ 31 జనవరి 1




## కళ్ళు తెరుచు మత్తులో ఒళ్ళు మరువకు

**ప్రజా జ్యోతి రామయంపేట్ డిసెంబర్ 30,,,,** పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టు ప్రాచైత్య సంస్కృతులను మన సంస్కృతులుగా మార్చుకొని విశ్రంకల పద్ధతులలో తనది కానిది తన సంస్కృతి లాగా విడిగా మద్యం సేవిస్తూ మాంసభక్షణ రాత్రంతా వెర్రి కేకలతో గందరగోళం సృష్టించడమే నా నూతన సంవత్సర సంబరాలు ప్రతి ప్రాంతానికి ఒక వాతావరణం కాలాలు నిర్ణయించబడతాయి దాని అనుసరించి ఆలగమనాన్ని ఆయా ప్రాంతాల పెద్దలు నెలలు సంవత్సరాలు వారాలు ఏర్పాటు చేస్తారు దేశంలో వాతావరణ పరిస్థితులను బట్టి మానవుల జీవన విధానం కొనసాగుతున్నది నైరుతి రుతుపవనాలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో వర్షాలకు ఆధారమవుతాయి. అప్పుడు మాత్రమే ఆ తర్వాత చలికాలం ఆ తర్వాత ఎండాకాలం కొనసాగుతున్నది కేరళ కర్ణాటక తమిళనాడు ప్రాంతంలో ఈశాన్య ఋతుపవనాలు పవనాలు అక్టోబర్ నుండి ఫిబ్రవరి వరకు కొనసాగుతాయి వర్షాకాలం వ్యవసాయ పనులు మొదలవుతాయి ఇలా ప్రాంత ప్రాంతానికి వ్యత్యాసం వలన నూతన సంవత్సర కాలాలు జరుగుతాయని సూర్య గమన కాలానుగుణంగా నెలలు సంవత్సరాలను నిర్ణయించారు. ఇలా ప్రతి ప్రాంతానికి ఆయా మతాల ధర్మాలను అనుసరించి నూతన సంవత్సరాలు వేర్వేరుగా ఉన్నాయి మన తెలుగు వారికి వచ్చే నూతన సంవత్సరం ఉగాదిగా కాలగమనాన్ని పట్టి నిర్ణయించారు మన భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ సంస్కృతిని ఇంకా బానిసత్వం వీడకుండా వారి అడుగుజాడల్లో సంస్కృతిని సాగిస్తున్నామని దానికి ఉదాహరణ డిసెంబర్ 31 జనవరి 1 గడ్డి కట్టే చలిలో వృక్షాలు మొక్కలు మనుషులు వికసించని ఈ కాలం పడమటి దేశాలలో సంవత్సరం మొత్తం కూడా మంచు కురుస్తూ ఉండడంతో వారికి జనవరిని సంవత్సరంగా వారి ప్రాంతంలో నిర్వహించుకోవడం వారి సంస్కృతి ప్రకారం వారి శరీరాలను వేడి చేసుకోవడానికి విస్కీ బ్రాందీ బీరు లాంటి మత్తు పదార్థాలను వాడుకోవడం ఎంతో అవసరం అందుకోసమే వారు అవసరం కోసం మద్యము సిగరెట్ మాంసం తినడం ఆనవాయితీ ఇప్పుడు మనం ఏమాత్రం సంబంధం లేని డిసెంబర్ 31 జనవరి ఒకటిని నూతన సంవత్సర మని కోట్లలో ఖర్చుపెట్టి విపరీతమైన మద్యాన్ని సేవించుతూ దాంతోపాటు ఏదో ఒకటి వీధులలో రోడ్లపై చిందులు వేస్తూ బాటిల్లను పగలగొట్టడం పక్క వారిపై దాడి చేయడం కాల్ రాను ధ్వంసం చేయడం ఇలాంటి రాక్షస కృత్యాలు ఎక్కడ మన సంస్కృతి కాదు ఏ దేశంలో చూసినా ఇతర మతాలవారు కానీ దేశాల వారు కానీ హిందూ సంస్కృతిని కానీ భారతీయ సంప్రదాయాలు కానీ పండుగలను కానీ ఇలా చేసుకోరు తొందరగా మనమే ఇతరుల పద్ధతులపై ఆధారపడి మన సంస్కృతిని నాశనం చేయడమే కాకుండా నూతన సంవత్సరంగా తెలుగువారి ఉగాదిని కూడా విస్మరించి పండుగలను ఇంకా బ్రిటిష్ వారి బానిసలుగా చేసుకున్నట్టు అవుతుందని గ్రహించాలి. తెలుగు వారి ఉగాది నూతన సంవత్సరం చెప్పడానికి ఉగాది రోజు భూమి సూర్యుడు ఒకే సరళరేఖలో ఉండి ఆరోజు సమాన స్థితిలో ఉంటుంది అందుకే ఆ కాలాన్ని కొత్త యుగంగా యుగాది అని పిలిచారు అది రాను రాను ఉగాదిగా మారిపోయింది. వసంత రుతువు గమనంతో చెట్లని పచ్చని చిగుళ్ళతో వికసించి పుష్పాలు పరిమళించి కోయిల నూతన సంవత్సరానికి సుమధుర రాగంతో స్వాగతం పలుకుతుంది. ముమ్మాటికి నూతన సంవత్సరం అప్పటివరకు ఓపిక పట్టి ఆరోజు కొత్త రుచులతో పండుగ జరుపుకోవడానికి సిద్ధం కండి ఇలా పరాయి సంస్కృతులుగా మార్చుకోవడమే కాకుండా విచ్చలవిడిగా డబ్బులను ఖర్చు చేయడం పండుగ అంటే ఇంటి వారందరికీ పలహారాలు ఖర్చు ఉంటుంది కానీ డిసెంబర్ 31న మాత్రం తమ తమ తాగి తందనాలడి తినడం ఒక్కరికి మాత్రమే తరుగుతుంది. ఇది నూతన సంవత్సరం పండుగ ఎలా అవుతుంది. అందుకే కళ్ళు తెరువు ఒళ్ళు మరువకు నీ సంస్కృతిని నువ్వు కాపాడడానికి కావలసిన తరుణమిది పంచాంగ పఠనం ద్వారా మనకు మన తెలుగు నెలలు అనుసరించడం లేదు. బ్రిటిష్ అప్పటి ప్రభుత్వం వదిలిపోయిన అతి హీనమైన సంస్కృతులను కా ల క్యాలెండర్ లను అనుసరిస్తున్నాం. మన తెలుగు నెలలు తెలుగు అంకెలు తెలుగు భాష మర్చిపోయా స్థితిలో నుండి బయట పడాలని ప్రతి ఒక్క యువత సంస్కృతి కోసం పాటుపడాలి. రామాయంపేట మండలంలో పోలీసులు కూడా వారం రోజుల నుండి రోడ్లపై నూతన సంవత్సర అనే అసభ్య ప్రవర్తన పై కన్ను వేసి లపై మద్యం సేవిస్తూ అల్లరి చేసే వారిపై కఠిన చర్యలకు సిద్ధమయింది. అంటే మనం చేస్తున్నది. సరైన సంబరాలు కావని గ్రహించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్

(సొంత నిధులతో తండాకు రోడ్డు నిర్మాణం)




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇస్తారు.. కానీ గెలిచాక వాటిని పట్టించుకునే వారు తక్కువ. అయితే, మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని తుజల్పూర్ గ్రామ సర్పంచ్ బుజ్జి పాండు నాయక్ మాత్రం ఇందుకు భిన్నమని నిరూపించుకున్నారు. తనను నమ్మి గెలిపించిన ప్రజల కోసం, దశాబ్ద కాలంగా పరిష్కారం కాని రోడ్డు సమస్యను తన సొంత నిధులతో తీర్చి ఆదర్శంగా నిలిచారు.

**12 ఏళ్ల నిరీక్షణకు తెర**

తుజల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వాల్య తండా ప్రజలు గత 12 ఏళ్లకు పైగా సరైన రోడ్డు సౌకర్యం లేక నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షాకాలంలో బురదమయమైన బాటలో నడవలేక, అత్యవసర సమయాల్లో వాహనాలు రాక తండా వాసులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమందికి విన్నవించినా ఈ రోడ్డు సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ముఖ్యంగా కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణానికి ముందుకు రాకపోవడంతో గుంతల మయంగా నిలిచిపోయింది.

**ఎన్నికల హామీ.. ఆచరణలో నిజం**

గత ఎన్నికల సమయంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బుజ్జి పాండు నాయక్.. "నన్ను గెలిపిస్తే వాల్య తండాకు రోడ్డు వేయిస్తానని" హామీ ఇచ్చారు. ఆయన మాటను నమ్మిన గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో ఆయన్ను గెలిపించారు. పదవిలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, ప్రజల కష్టాలను చూసి చలించి తన సొంత నిధులతో తుజాల్పూర్ గ్రామం నుండి వాల్య తండా వరకు రోడ్డు పనులను ప్రారంభించారు.

**గ్రామస్తులు, తండావాసులు హర్షం**

చెప్పిన మాట ప్రకారం రోడ్డు వేయిస్తున్న సర్పంచ్ బుజ్జి పాండు నాయక్ కృతజ్ఞతను గ్రామ, తండా ప్రజలు కొనియాడారు. "దశాబ్ద కాలనికి పైగా ఎవరూ చేయని పనిని, సర్పంచ్ తన సొంత ఖర్చుతో చేస్తున్నారని" గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

– అన్నింటిల్లో ప్రావీణ్యం సంపాదించాలి – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 30 :** తెలంగాణ గణిత ఫోరం మెదక్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 21 మండలాలలో మండల స్థాయిలో తెలుగు , ఇంగ్లీష్ , ఉర్దూ మీడియంలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో గణిత టాలెంట్ టెస్ట్ స్థానిక సాయి బాలాజీ గార్డెన్స్ నందు మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరై మాట్లాడుతూ చిన్నప్పుడు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ నందు అప్పటి హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా గణిత టాలెంట్ టెస్ట్ నందు బహుమతి అందుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ విద్యార్థులు కూడా గణితంతో పాటు అన్ని విషయాల్లో ప్రావీణ్యం సంపాదించాలని, ప్రతిభా వంతులైన విద్యార్థులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు కాన్సెప్ట్ నేర్చుకోవటంలో సహకరించాలని, విద్యార్థులు అందరూ 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా ఏసీజీఈ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి , సమగ్ర శిక్ష అధికారులు నవీన్, రాజు, మెదక్ మండల విద్యాధికారి శంకర్ , హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి మధు మోహన్ ,టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షులు బాలరాజు, నరసింహ రెడ్డి పాల్గొన్నారు. విజేతలు: ఇంగ్లీష్ మీడియంలో మొదటి బహుమతి విగ్నేష్ జడ్పీ హెచ్ ఎస్ కోనాపూర్ రెండవ బహుమతి ఉదయ్ కుమార్ జడ్పీ హెచ్ ఎస్ మాచవరం మూడవ బహుమతి తేజస్విని జడ్పీ హెచ్ ఎస్ హవేలీ ఘనపూర్,తెలుగు మీడియంలోమొదటి బహుమతి సక్కుబాయి కేజీబీవీ శివంపేట,రెండవ బహుమతి శ్రీ చందన కేజీబీవీ టెక్మాల్, సింధూజజడ్పీ హెచ్ ఎస్ బూరుగుపల్లి, ఉర్దూ మీడియంలోజియా బేగం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మెదక్, గురుకుల/మోడల్ స్కూల్ నుండి మొదటి బహుమతి జువేరియా ఫాతిమా టీజీఆర్ ఎస్ మెదక్,రెండవ బహుమతి ఆదిత్య టీజీ ఎంఎస్ చేగుంట,మూడవ బహుమతి రుచిత టీజీ ఆర్ ఎస్ మెదక్,విజేతలకు జిల్లా కలెక్టర్ బహుమతి ప్రధానం చేశారు.

## జీవాలకు నట్టల మందు నివారణ

– గ్రామ సర్పంచ్ రాము యాదవ్



**మనోహరాబాద్, డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం పశు వైద్య అధికారులు గ్రామ సర్పంచ్ రాము యాదవ్, జీవాలకు నట్టల మందు నివారణ వేశారు. గ్రామ సర్పంచ్ రాము యాదవ్ గ్రామంలోని గొర్రెల పాకల వద్దకు వెళ్లి పశు వైద్య అధికారులతో కలిసి జీవాలకు నట్టల ముందు నివారణ చేశారు. రాము యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే గ్రామ సర్పంచ్ గా బాధ్యతయుతంగా సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి తోడ్పడాలి

**– గాయత్రి నగర్ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను తీసుకురావాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకుంటున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2026 సంవత్సరం క్యాలెండర్ ను రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. కాలనీ సంక్షేమ సంఘాలు స్థానిక సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్, కనకరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్.ఎఫ్.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవం



**పరిగి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పరిగి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎస్.ఎఫ్.ఐ ఆవిర్భావం సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజు గౌడ్ మాట్లాడుతూ..

**ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించిన జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) 1970 సంవత్సరంలోని కేరళలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో, "అధ్యయనం –పోరాటం" నినాదంతో డిసెంబర్ 29,30,31 తేదీలలో 8 మంది తోటి ఏర్పడి నేడు దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు.. కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద బిజెపి పార్టీ విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి అశాస్త్రీయమైన, చరిత్రని వక్రీకరించే విద్యను నేడు విద్యార్థులకు అందిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కూడా విద్యాశాఖ కి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రభుత్వాన్ని విమర్శించారు. తక్షణమే రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వరుణ్, శివ శంకర్, కలిమ్, చేరణ్, గణేష్, సుమీర్, రియాజ్, షాహిద్, తలహా, ప్రవీణ్,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## పూడూరులో కాంగ్రెస్‌కు భారీ షాక్

**– 200 మందితో బీఆర్ఎస్‌లో చేరిన మహమ్మద్ అలీ**





**పరిగి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** పరిగి నియోజకవర్గం పూడూరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పూడూరు మండలం కేరెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో 200 మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై అసంతృప్తితోనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు నూతనంగా చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, పూడూరు మాజీ ఎంపీపీ మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజహర్, ఆదిల్, ప్రవీణ్, నరసింహ, వెంకటయ్య, రయీస్‌తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రానున్న రోజుల్లో పరిగి నియోజకవర్గంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని నేతలు ధీమా వ్యక్తం చేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేవారు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్ తేవాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి డిసెంబర్ 30(ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకురావద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. వాటి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు తదితర సామగ్రి అందించాలని సూచించారు. ఈ సామగ్రిని త్వరలోనే విద్యార్థులకు పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యా సామగ్రి పిల్లల చదువుకు, దుప్పట్లు చలికాలంలో వారి ఆరోగ్యానికి ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థుల్లో లింగ సమానత్వం, పెంపొందించడమే ప్రధాన లక్ష్యం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 30 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కోత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 10 రోజుల పాటు సూపర్‌నోవా క్యాంప్ విజయవంతంగా ముగింపు వికారాబాద్ జిల్లా కోతపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో వాయిస్ 4 (వాయిస్ 4) ఆధ్వర్యంలో నిర్వహించిన బాయ్స్ 4 చేంజ్ – సూపర్‌నోవా క్యాంప్ 10 రోజుల పాటు విజయవంతంగా కొనసాగి ముగిసింది. ఈ క్యాంప్ ద్వారా విద్యార్థుల్లో లింగ సమానత్వం,సామాజిక బాధ్యత,ఆరోగ్యకరమైన ఆలోచనలను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ 10 రోజుల క్యాంప్‌లో విద్యార్థులకు లింగం,లింగ గుర్తింపు మధ్య తేడా,లింగ ఆధారిత వివక్ష,వివిధ రకాల హింస, ట్రాన్స్‌జెండర్లపై అవగాహన, ఆరోగ్యకరమైన సంబంధాలు, భవిష్యత్‌లో స్థిరమైన కెరీర్ నిర్మాణంపై విస్తృత అవగాహన కల్పించారు. చర్చలు, పాత్రాభినయాలు, స్కిట్‌లు, నృత్యాలు వంటి కార్యాచరణాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు పెంపొందేలా శిక్షణ ఇచ్చారు. ఈ క్యాంప్‌ను కౌన్సిలర్లు సాయి కాశ్యన్,శివప్రసాద్,వంశీ, హేమంత్ సమర్థవంతంగా నిర్వహించగా, ఫీల్డ్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ సమన్వయంతో



కార్యక్రమాలు సజావుగా సాగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బసప్ప మరియు బోధనా సిబ్బంది పర్యవేక్షణలో ఈ శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సూపర్‌నోవా క్యాంప్ విద్యార్థుల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## శ్రీరామచంద్రమూర్తి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**– ఆలయ నిర్మాణానికి విరాళాల వెల్లువ – కోట్ పల్లి రాజు రూ 51వేల విరాళం**



**తాండూరు డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం ఇందిరానగర్‌లో కొలువు దీరిన శ్రీ రామచంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఆలయ పునర్నిర్మాన పనులు ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు అనేకమంది భక్తులు విరాళాలు అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు. తాండూరు పట్టణం సీసీఐ కాలనీలో నివాసం ఉండే కోటపల్లి రాజు ఆలయ నిర్మాణానికి తనవంతు విరాళంగా రూ 51వేల రూపాయలను అందించినట్లు ఆలయ నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి కృపతో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆలయం నిర్మాణం పనులు జరుగుతున్నాయని చెప్పారు. స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు సైతం ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించారని చెప్పారు. ఆలయ నిర్మాణం పనులు ఎంతో శాస్త్రీయంగా ప్రణాళిక ప్రకారం కొనసాగుతుందని చెప్పారు.

## సమన్వయంతోనే రెండు రాష్ట్రాల పోలీస్ వ్యవస్థ ముందుకెళ్లాలి

- కల్బుర్గి డిఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం
- ముఖ్య అతిథులుగా కల్బుర్గి ఎస్పీ శ్రీనివాస్
- తెలంగాణ డిఎస్పి నర్సింగ్ యాదయ్య





**తాండూరు డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పోలీస్ ఉన్నతధికారుల సవేశం రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం చెట్టినాడు సిమెంట్ కర్మాగారంలో జరిగింది. మంగళవారం రోజు తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య, కర్ణాటక రాష్ట్రం కల్బుర్గి డిఎస్పి సంగమ్ నాథ్ ల నేతృత్వంలో పోలీసుల రివ్యూ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి కల్బుర్గి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎడాదిలో జరిగిన పలు కేసులపై ఇరు రాష్ట్రాల పోలీసు అధికారులు చర్చించినట్లు చెప్పారు. రాష్ట్ర సరిహద్దుల నుండి పలు నిషేధిత పదార్థాలు తరలించడంలో గాని పలు రకాల కేసులలో నేరస్తులుగా ఉన్న వ్యక్తుల పట్ల రెండు రాష్ట్రాలకు చెందిన పోలీసు అధికారుల సమన్వయంతోనే కేసులను చేదించగలమని చెప్పారు. అదేవిధంగా రెండు రాష్ట్రాల మధ్యన గల నదుల నుండి అక్రమంగా తరలించే వనరులపై ఇరు రాష్ట్రాల పోలీస్ శాఖ నమోదు చేసిన కేసుల పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవడం కోసం సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక రాష్ట్రంలో నమోదైన కేసుకు సంబంధించిన వ్యక్తులు ఇతర రాష్ట్రాలలో నివాసం ఉండి అక్కడ కూడా అదే పనిగా చేసే దోపిడీ వ్యవస్థను నియంత్రించడంలో పోలీసులు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఏ విధమైన ఘటనలు జరిగిన ఆయా ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నడుచుకోవాల్సిన అవసరముంది అన్నారు. 2025 సంవత్సరంలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో వివిధ రకాల కేసుల విషయంపై పోలీసు ఉన్నతాధికారులు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న హరిప్రియ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి దంపతులు



**పరిగి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మందిరంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి మాజీ జెడ్పిటిసి హరిప్రియ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ద్వార దర్శనం అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న నాయకులు, ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## అనన్య క్రియేషన్ నూతన సినిమాని ప్రాంభించిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ గోపాల్ నగర్ లో అనన్య క్రియేషన్ నూతన సినిమాని భద్రం సి–కేర్ఫుల్ బ్రదర్ అనే నూతన సినిమా సూటింగ్ ని కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సినిమా లో హీరోగా నటిస్తున జనసైనికుడు నరేష్ రాయల్ ని, దర్శకుడు జక్కన్నని, సినీ బృందాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల పై ఆశ పెట్టుకోకుండా అందరూ కలసి స్వయం ఉపాధిగా నిర్మించిన సందేశాభిముఖీ చిత్రాలను ప్రజలు ఆదరించాలని కోరుకుంటు, ఈ సినిమాలో జనసైనికుడు హీరో గా నరేష్ రాయల్ నటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా అయ్యేలా చర్యలు తీసుకోండి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30(ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జగతగిరిగుట్ట పరిధిలో ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చెయ్యాలని నిఘా, భద్రత పెంచాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో సీఐ వెంకటేష్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు సీఐ బెల్ట్ షాప్ లు ఈ రెండు రోజులు ఎట్టి పరిస్థితులో నడవకుండా కఠినమైన ఆదేశాలు జారిచేయ్యాలని, అదే విధంగా స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్టాప్, స్మశాన వాటిక, ఈ సేవ సెంటర్, హెచ్ఎంటి స్మశాన వాటిక, రింగ్ బస్తి చౌరస్తా, ప్రభుత్వ పాఠశాలల దగ్గర, దేవాలయం మెట్ల దగ్గర, హెచ్ఎంటి ఖాళీ స్థలంలో, రాజీవ్ గృహకల్ప కాని స్థలాల్లో, బెల్ట్ షాపులు, గుట్ట చౌరస్తా తదితర ప్రాంతంలో నిత్యం గస్తీ ఉండేలా ఏర్పాటు చేయాలని కోరారు. గత సంవత్సరం కూడా ప్రశాంతంగా జరిగిందని ఈ సంవత్సరం కూడా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అవసరమైతే పత్రిక ప్రకటనను విడుదల చేయాలని కోరడం జరిగింది. సీఐ స్పందిస్తూ శాంతి భద్రత ల రక్షణ కోసం తమ వంతుగా పనిచేస్తామని చెప్పి,ఆయా బస్తిల మరియు బెల్ట్ షాప్ ల వివరాలను రాసుకొని ఎలాంటి గొడవలు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు,రాములు , కోశాధికారి సదానంద్, జర్నలిస్టు రామస్వామి, సిపిఐ నాయకులు సాయిలు, కే వెంకటేష్, శ్రీనివాస్ చారి, రాధాకృష్ణ, శ్రీనివాస్ యాదవ్, కుమారస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు

## ఎత్తైన ఏడు శిఖరాలను అధిరోహించి ప్రపంచ రికార్డులు సాధించిన తెలుగు తేజం

**– కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన విశ్వనాథ్ 16 ఏళ్లకే రాష్ట్రపతి చేత పురస్కారం అందుకోవడం అభినందనీయం**

**– విశ్వనాథ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** అతి చిన్న వయసులో ఏడు ఖండాల్లో ఏడు ఎత్తైన శిఖరాలు అధిరోహించడమే కాకుండా ప్రపంచంలోని 20కి పైగా పర్వతాలు అధిరోహించి నాలుగు ప్రపంచ రికార్డులు సాధించి న విశ్వనాథుని మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్లు కు విశ్వనాథ్ ఇంత పేరు ప్రఖ్యాతలు తేవడం రాష్ట్రపతి చేత పురస్కారం అందుకుని, దేశంలోనే అతి చిన్న వయసులో ఇన్ని రికార్డులు సాధించన వ్యక్తి మన కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందడం మనకు గర్వ కారణం అని అన్నారు. తల్లితండ్రులు కూడా పిల్లల్లో ఉన్న ప్రతిభ నుగుర్తించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. పిల్లలు తమ అనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి తల్లిదండ్రులు ప్రోత్సాహం కూడా ఎంతో ముఖ్యమని, అలాగే ఈ మధ్యకాలంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన ఎంతోమంది పిల్లలు క్రీడల్లో రాణించి ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలవడం ఎంతో సంతోషించ తగ్గవిషయం అని అన్నారు. తాము ఎంచుకున్న రంగాల్లో పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి కృషి చేస్తే ఫలితం ఖచ్చితంగా ఉంటుందని, ఇందుకు నిదర్శనమే విశ్వనాథ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ముద్దం నరసింహ యాదవ్, దారం సతీష్ గుప్తా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారికి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో, వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి..గోదావరి హోమ్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో మాధవ రెడ్డి, నాగేష్ రెడ్డి, మురళి, సతీష్, సంజీవ్ రెడ్డి, సతీష్ చక్రవర్తి, పాపయ్య, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, శ్రీను ముదిరాజ్, సందీప్ గౌడ్, నాగదీప్ గౌడ్, శ్రవణ్, ప్రణయ్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## పరమ పవిత్రం వైకుంఠ ఏకాదశి పర్వదినం... వైకుంఠ ద్వార దర్శనం... సర్వదా శుభదాయకం

**– స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలి**

**– పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం**





**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట్ లోని స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వారి కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు వేదాశీర్వచనాలతో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. సత్యం శ్రీరంగంని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముక్కోటి దేవతలతో కలిసి శ్రీ మహావిష్ణువు దర్శనమిచ్చే ఈ పర్వదినాన, భగవంతుడి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ, శ్రీమన్నారాయణుడి కృపతో మన రాష్ట్రం శాంతి, ఐక్యత, సమానత్వ మార్గంలో ముందుకు సాగాలని, ప్రజల జీవన స్థాయి మరింత మెరుగుపడాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ తూము శ్రీ హరి పటేల్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తూము కొండల్ రావు, పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని కలిసిన నూతనంగా ఎనికైనా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 30,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలో 2025 డిసెంబర్28 ఆదివారం రోజున జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులు జగిత్యాల శాసనసభ సభ్యులు డా.సంజయ్ కుమార్ ను కలిసిన నూతనంగా ఎనికైనా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ





జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వారి నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 30,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు ఆడువాల లక్ష్మణ్ నాయకులు



దుమాల రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎం డి జమాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుమాల తిరుపతి కోశాధికారి చంద్రశేఖర్ సహాయ కార్యదర్శి కొంక సత్యం డైరెక్టర్లు సలాం, చిట్యాల గంగాజాం, జూపల్లి ప్రతాప్, మోయిద్ ,గుర్రం చందన్ కుమార్,బొల్లంపల్లి సంపత్ కుమార్, మాజీ ఏం పి పి మహేష్, కండ్లపల్లి సర్పంచ్ బాలే గంగారాం మాజీ సర్పంచ్ చందా శేఖర్ వంజరిపల్లి సర్పంచ్ గంగామల్లయ్య , తధితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం దారా శ్రీ వెంకటేశ్వర స్వామివారి ని దర్శించుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్


జగిత్యాల టౌన్, డిసెంబర్ 30,ప్రజాజ్యోతి జగిత్యాల అర్బన్ మండల అంబారీపెట్ గ్రామంలో కొలువైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వారం



నుండి దర్శించుకునీ ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్ కుమార్ రాధిక.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామ్మోహన్ రావు, నాయకులు అడువాల లక్ష్మణ్, అంబారీ పెట్ గ్రామ నాయకులు భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పూజలు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 30,ప్రజాజ్యోతి జగిత్యాల మండలం అంబారిపేట్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా



జీవన్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు.వారి వెంట హస్నాబాద్ ,అంబారిపేట్ గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**ఉదయం 4గం.ల నుంచే భక్తులకు దర్శనము**
**దర్శనానికి బారులు తీరిన జనం**

జగిత్యాల టౌన్,డిసెంబర్ 30,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని తులసినగర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు.ఈ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉదయం 3 గంటల నుంచి భక్తులు బారులు తీరారు స్వామివారి కి ఉదయం అభిషేకం నిర్వహించి భక్తులకు 4 గం లకు దర్శనాన్ని కలిపించారు స్వామివారిని ప్రత్యేకంగా శేష వాహనంపై కూర్చోబెట్టి తులసి, గులాబీ, సంపెంగ, మల్లె పూలమాలతో అలంకరించి భక్తులకు ఉత్తర ద్వారం దారా దర్శనం కలిపించారు. ఈ ముక్కోటిఏకాదశి విశిష్టత ను ఆలయ అర్చకులు వివరిస్తూ ముక్కోటిఏకాదశి అనంతమైన పుణ్యఫలం అని చెప్పుకోవాలి. భారతీయులు కాంతిని ఆరాధించేటటువంటి వారు. ప్రాఙ్ముఖంగా ప్రయాణించేటటువంటి వారు. దేహంలో ఎప్పుడూ కూడా ఎడమ భాగాన్ని కుడి భాగం నియంత్రిస్తూ ఉంటుంది. వామ భాగం స్త్రీ సంబంధితమైనటువంటి భాగం. ప్రేమ, పారమార్థిక దృష్టి, లౌకిక సుఖములు, ఆనందములు ఇవన్నీ కూడా ఉత్తర దిక్భాగంలో ఉంటాయి. వీటన్నింటినీ నియంత్రించేది ఎడమ భాగం. అలాగే మన దృష్టి కూడా నిరంతరం ఎడమ వైపుకే ప్రసరిస్తూ ఉంటుంది. ఉత్తరం దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంది. అన్నింటికంటే మించి ఈ విశాల విశ్వమంతా కూడా తన చుట్టూ తానూ తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అనుకుంటే ఈ విశ్వంలో ఉండే అంతర్భాగము ఆక్సిల్ అంటారు దానిని అది దీనికి వ్యతిరేకంగా



తిరుగుతూ ఉంటుంది ఈ విశ్వము దక్షిణం వైపునుంచి ఉత్తరం వైపుకు ఆంటీ క్లాక్ వైజ్ తిరుగుతూండగా అందులోని అంతర్భాగం ఉత్తరం వైపునుంచి దక్షిణానికి క్లాక్ వైజ్ గా తిరుగుతుంది. ప్రాగ్ ఆరభ్య దక్షిణేణ వర్తనం మన హిందూ ధర్మంలో అందుకోసమే ఆలయానికి వెళ్తే ప్రదక్షిణ చేయాలి ప్రాగ్ ఆరభ్య దక్షిణేన వర్తనం. ఉత్తరంగా, ఈశాన్యంగా, తూర్పుగా, ఆగ్నేయం, దక్షిణం ఇలా ప్రదక్షిణ చేస్తూ ఉంటాం. కనుక ఈ రెండింటి మధ్య ఉండే వైరుధ్యం వల్ల కలిగిన ఆకర్షణ శక్తి చేత మనం ఈ భూమిమీద అంటిపెట్టుకొని ఉన్నాం దానికే భూమ్యాకర్షణ శక్తి అని పేరు.ఈ ముక్కోటిఏకాదశి రోజున ఉత్తర దిగ్భాగ మార్గాన్ని అనుసరించి ఇంక రెండు మూడు రోజులలో సూర్యనారాయణ మూర్తి ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటాడు. ఈరోజున మనం ఉత్తర దిగ్భాగంతో ప్రయాణం ప్రారంభం చేసినట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుంది. ఈ భూమితో ఉండే ఆకర్షణ సంబంధిత సంబంధాలన్నీ కూడా తొలగిపోయి ఆ శ్రీమన్నారాయణ మూర్తిని చేరుకుంటాము. భవ బంధనాలన్నీ కూడా తొలగిపోతాయి అనేటటు వంటి రహస్యాన్ని కనుగొన్న ప్రాచీనులు ఈ అంశాలన్నీ కూడా శాస్త్రోక్తంగా చెప్తే అందరికీ అర్థం అవుతాయో లేదో అనే ఉద్దేశ్యంతో కథలను జోడించి విభీషణ శరణాగతి కథ, వైకుంఠ ఏకాదశి కథ, ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి ఈనాడు మనకు దర్శనమిస్తాడు. మూడు కోట్లతో రంగధాముని దర్శనమిస్తాడు. ఇలా చెప్పి ఆలయాలవైపు మనల్ని మరల్చారు. స్వామి దర్శనం చేసుకోండి అంటూ అనుజ్ఞనిచ్చారు. మన ప్రయత్నం కాకుండా గురువుతో ప్రయత్నం కావాలి. స్వప్రయత్నం కూడదు అంటుంది ధర్మము. కాబట్టి నారాయణుడే అటువంటి మనలో జ్ఞానమును ప్రేరేపించు వాడు. ఆయన ప్రపన్నుడు. అడిగిన వాళ్ళందరికీ కూడా ఆశ్రయం ఇచ్చే ప్రపన్నుడు. ఎవరిని రక్షించాలా? అని సంసిద్ధుడై ఉంటాడుట. కాబట్టి ఉత్తర ద్వార దిశగా మనం ప్రయాణం చేస్తే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి. అన్నింటికంటే కోరవలసినది ఏమున్నది ఈ లోకంతో భవ బంధనాలనుంచి విముక్తి. మోక్షము అంటే ముచిల్ మోక్షణే అని అర్థం. బంధనాలనుంచి ముక్తిని పొందడము, విముక్తిని కలిగించుకోవడము అని అర్థం. అందుకే ఉత్తర దిశ ఇంత ప్రాముఖ్యం కలది, ఇంతగా ఈ ముక్కోటిఏకాదశి విశేషత ఈ పండుగకు ఉన్నది అని వివరించారు.ఈ రోజున ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి ని దర్శించుకుంటే పుణ్యం పొందుతారు అని తెలిపారు ఈ రోజున ఉత్తర ద్వారా దర్శనం అనేది ప్రాముఖ్యత చోటు చేసుకుంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు ఆలయ కమిటీ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాహ్ కృపతో పదేళ్ల విజయయాత్ర

**- అర్ఫా ట్రావెల్స్ అండ్ టూర్స్**
**- విశ్వాసానికి చిరునామా**

కోరుట్ల, డిసెంబర్ 30 ప్రజాజ్యోతి బిస్మిల్లాహ్ అంటూ మొదలైన ఒక చిన్న ప్రయాణం నేడు వేలాది మందికి



ఆశీర్వాదంగా మారింది. అల్లాహు తాలా అపార కృపతో అర్ఫా ట్రావెల్స్ అండ్ టూర్స్ సంస్థ పదేళ్ల విజయవంతమైన సేవల్ని పూర్తి చేసుకొని 10వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ సంతోషకర సందర్భంలో నూతన సంవత్సరము 2026కు సంబంధించిన క్యాలెండర్‌ను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ ఆవిష్కరణ కార్యక్రమం పవిత్ర దువాలతో, హృదయాలను తాకే ప్రార్థనలతో ప్రారంభమైంది. ఈద్గా అధ్యక్షులుఎం.ఏ. అస్రార్ , జమాత్-ఎ-ఇస్లామీ అధ్యక్షులు ఇలియాస్ అహ్మద్ ఖాన్ , మౌలానా అబ్దుల్ రహీం తారిక్ ,ముఫ్తీ అబ్దుల్ ముజీబుర్ రెహ్మాన్ ఖాస్మీ, మస్జిద్-ఎ-బిలాల్ అధ్యక్షులు ఎం.డి. జానీ లు లాంటి ప్రముఖ మత పెద్దలు ఈ వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ట్రావెల్స్ అనేది కేవలం ప్రయాణం కాదు అది విశ్వాసం, భరోసా, నిజాయితీకి ప్రతిబింబం అని పేర్కొన్నారు. గత పదేళ్లుగా అర్ఫా ట్రావెల్స్ అండ్ టూర్స్ సంస్థ హజ్, ఉమ్రా యాత్రికులకు నమ్మకమైన మార్గదర్శిగా నిలిచి, వారి కన్నీళ్లలో ఆనందం నింపిందని తెలిపారు. ప్రతి యాత్రికుడి వెనుక ఉన్న దువాలు, సంతృప్తి ఈ సంస్థకు అసలైన ఆస్తి అని అభిప్రాయపడ్డారు.చిన్న కార్యాలయం నుంచి ప్రారంభమైన అర్ఫా ట్రావెల్స్ ప్రయాణం నేడు సమాజంలో విశ్వాసానికి చిరునామాగా నిలిచింది లాభం కంటే సేవకు ప్రాధాన్యతనిస్తూ, అల్లాహ్ భయంతో



నడిచిన ప్రతి అడుగు సంస్థను ఈ స్థాయికి తీసుకువచ్చిందని పలువురు భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ,స్థానిక ప్రముఖులు, సంస్థ సిబ్బంది అర్ఫా ట్రావెల్స్ అండ్ టూర్స్ మరిన్ని సంవత్సరాలు ఇలాగే సేవలతో వెలుగొందాలి అంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పదేళ్ల విజయానికి ముద్రగా విడుదలైన 2026 క్యాలెండర్ రాబోయే రోజుల్లో కూడా సంస్థ ప్రయాణం అల్లాహ్ కృపతో, ప్రజల దువాలతో ముందుకు సాగుతుందనే ఆశకు ప్రతీకగా నిలిచింది.

# ఎన్నికల్లో పోటీ చేశాడని ఉద్యోగం నుంచి తొలగింపు

**- జిల్లా కలెక్టరేట్‌లో బాధితుడి ఆవేదన**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 30 : స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసినందుకు గాను, తనను ఉద్యోగం నుంచి తొలగించారంటూ ఓ కార్మికుడు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం మొరపెట్టుకున్నారు. పాలకుర్తి మండలం బసంత్ నగర్ కృష్ణానగర్‌కు చెందిన తువ్వ సతీష్ యాదవ్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో పర్మినెంట్ ఉద్యోగిగా



పనిచేస్తున్నారు. ఈ నెల 14న జరిగిన ఎన్నికల్లో ఆయన సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలిచారు. అయితే, ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడనే కారణంతో కంపెనీ యాజమాన్యం ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. సింగరేణి వంటి పెద్ద సంస్థల్లోనూ లేని నిబంధనలను సాకుగా చూపి, ఉద్దేశపూర్వకంగా నోటీసు ఇవ్వడం వల్ల తాను ఎన్నికల్లో ఓటమి పాలవడమే కాకుండా, ప్రస్తుతం ఉద్యోగం కూడా కోల్పోవాల్సి వచ్చిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబం గడవాలంటే ఉద్యోగమే ఆధారమని, యాజమాన్యంపై చర్యలు తీసుకుని తనకు తిరిగి ఉపాధి కల్పించాలని కోరుతూ ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన అధికారులు విచారణ నిమిత్తం ఫిర్యాదును జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) కి పంపించారు.

# శాంతినగర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల దుస్థితిపై బీజేపీ తీవ్ర ఆందోళన

రాజన్న సిరిసిల్ల ప్రతిరోజు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ ప్రాంతంలో కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని, పిచ్చిమొక్కలతో నిండిపోయి ఉండటం అత్యంత దురదృష్టకరమని దుమాల శ్రీకాంత్ పట్టణ అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ, సిరిసిల్ల పట్టణ శాఖ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఇళ్లను స్వయంగా పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిర్మించిన ఇళ్లు ఇలా నిర్లక్ష్యానికి గురవడం ప్రజాధనానికి ఘోరమైన అవమానమని అన్నారు. ఖాళీగా ఉన్న ఇళ్లలో ఎలక్ట్రికల్ వైర్లు, మోటార్లు, ఐరన్ సామాగ్రి దొంగలపాలవుతుండగా, ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణ శివారులో అత్యంత ఖరీదైన స్థలంలో ఇట్టి డబుల్ బెడ్ రూమ్ ఇలడ్లు నిర్మాణం జరిగినవి అంతకుముందు ఇదే స్థలంలో గౌరవ ఎస్సీ కులస్తులకు కాలనీ నిర్మించి అది కూడా శిథిలావస్థకు చేరగా వాటి స్థానంలో ఈ డబల్ బెడ్ రూమ్ ఇడ్లు నిర్మించారు ఇప్పుడు ఇవి కూడా వాటిలాగే సితిలావస్థకు చేరే పరిస్థితి ఉందన్నారు గతంలో ఈ ఇళ్లను మొదటగా ఎస్సీ కులస్తులకు కేటాయించిన తర్వాత మిగతా అర్హులకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఆ ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైందని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఆ సమస్యను పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలని డిమాండ్ చేశారు.అప్పటి మంత్రి, ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే అప్పుడు డబల్ బెడ్ రూమ్లు పంపిణీ చేయగా ఇంకా 900 మంది మిగిలిన వారు ఉన్నారు అందులో నుండి కొంతమంది కి పట్టాలు ఇచ్చారు కనీసం వారికి స్థలం కూడా చూపించలేదని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా సమస్యలను విస్మరించి కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితమవడం బాధాకరమని మండిపడ్డారు.కిరాయిలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఈ డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని, లేనిపక్షంలో ఇవి పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గారు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని, అర్హులైన నిరుపేదలకు



ఇళ్లను వెంటనే కేటాయించాలని బీజేపీ సిరిసిల్ల పట్టణ శాఖ తరఫున డిమాండ్ చేస్తున్నామని దుమాల శ్రీకాంత్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, మెరుగు శ్రీనివాస్, మోర రవి, నరసయ్య, దూడం సురేష్, గాని శ్రీనివాస్, కంబోజి శ్రీధర్, అంకారపు రాజు వర్ణాల శేఖర్ బాబు అభి కనుకయ్య దేవరాజు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చాటిన ఐపీఎస్ విద్యార్థులు.....

సుల్తానాబాద్, డిసెంబర్ 30(ప్రజా జ్యోతి): ఇడాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఇగ్నైట్ గ్రాండ్ ఫైనల్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో ఘన విజయాలు సాధించారు. ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన ఇడాక్ ఇగ్నైట్ గ్రాండ్ ఫైనల్ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న పోటీదారులతో పోటీపడి, వివిధ కేటగిరీలలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చి బహుమతులు అందుకున్నారు.ఫలితాల్లో ఎం. సంప్రీత్ సంగీత వాయిద్య విభాగంలో ప్రథమ బహుమతి, ఎం. సాత్విక గానం విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. అకాడెమిక్స్ విభాగంలో పి. కృశిక, ఆర్. వికాస్ ఇద్దరూ ప్రథమ బహుమతి గెలుచుకొని తమ ప్రతిభను నిరూపించారు.



అదేవిధంగా డి.ఎస్. జతిన్ సంగీత వాయిద్య విభాగంలో ద్వితీయ బహుమతి, ఎం. సంచిత్ రోల్ ప్లే విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. కె. శ్రీహిత శాస్త్రీయ నృత్య విభాగంలో తృతీయ బహుమతి పొందగా, ఐరా మాన్వా రోల్ ప్లే విభాగంలో అద్భుత ప్రదర్శనకు గాను ప్రత్యేక జ్యూరీ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం ,తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని వారు తెలిపారు. విజేతలకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హమాలీ సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం

కోనరావుపేట: డిసెంబర్.30(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్ లను హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం సభ్యులు పరిశరములు రమేష్ బాబు రాములు ఆనందం కాశీరామ్ శ్రీనివాస్ రాజు స్వామి చందు మల్లికార్జున్ రాజు శ్రీనివాస్ లు ఉన్నారు



### ఖమ్మం కమిషనరేట్ ప్రజలకు
# ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ సూచనలు
– ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో సంతోషం గా జరుపుకోవాలని కోరుతున్నాము.యువకులు బైక్ మీద ప్రమాదకర విన్యాసాలు, అతి శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకి గురి చేయవద్దు.చేస్తే అటువంటి వాహనాలు స్వాధీనం చేసుకోబడతాయి. నూతన సంవత్సర వేడుకలు కారణం గా ఖమ్మం నగరం నలు మూలల డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదు.మద్యం సేవించి పోలీసులకి దొరికిన యెడల మీరు జైలుకి వెళ్లాల్సి వస్తుంది. మీ సంతోష సమయం పోలీస్ స్టేషన్ లో గడపకండి.స్త్రీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించండి,మీ ఆనందం కోసం ఇతరులకు ఇబ్బంది కల్గించ వద్దు.మీరు షాపింగ్ కి లేదా ఏదైనా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు పోలీస్ సూచనలు పాటిస్తూ, ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా చూసుకోగలరు.

# సమన్వయతో చివరి వరకు పోరాడితే విజయం
– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – క్రీడలు మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది
– విజయ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక క్రీడలలో ముందుకు సాగాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, జట్టులో క్రీడాకారుల సమన్వయంతోనే విజయం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కొణిజర్ల లోని విజయ ఇంజనీరింగ్ కళాశాల మైదానం నందు నిర్వహిస్తున్న ఈతరం క్లబ్,ఈనాడు ఆధ్వర్యంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ క్రికెట్ లీగ్ 2025' ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల ముంగిపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఫైనల్ పోటీలలో సీనియర్ విభాగంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల, ఖమ్మం ఎస్ఆర్బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో హార్వెస్ట్ జూనియర్ కళాశాల,కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టులకు విభాగాల వారిగా విజేతలకు, రన్నరఫ్ జట్టులకు ట్రోఫీలను జిల్లా కలెక్టర్ ప్రధానం చేసి, ప్రోత్సాహక బహుమతులను క్రీడాకారులకు కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల మరింత అసక్తి పెరగాల్సిన అవసరం ఉందని, క్రీడల వల్ల సమయస్ఫూర్తి, ఐకత్య నేర్చుకుంటామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు.మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు.ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ఉషాకిరణ్,రవిమారుత్ తదితరులు పాల్గొన్నారు.

# శామ్యూల్ జోసెఫ్ ఆధ్వర్యంలో 500 మంది పేద పాస్టర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం
– గ్రేస్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ బిషప్ జాకోబ్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం గ్రేస్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ బిషప్ జాకోబు అధ్యక్షతన జాకోబు తనయుడు శామ్యూల్ జోసెఫ్ ఆధ్వర్యంలో 500 మంది పేద పాస్టర్ల కుటుంబాలకు బియ్యం,కిరాణా సరుకులు,దుప్పట్లు,చొక్కాలు,చీరలు పంపిణీ చేయడం జరిగింది.నూతన సంవత్సరాన్ని ఆశతో ప్రారంభించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం 2025 డిసెంబర్ 30వ తేదీ ఉదయం 11.00 గంటలకు, ఖమ్మం బైపాస్ రోడ్డులోని ఎం.బి. గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పి. నీరజ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ ఎదులపురం మున్సిపాలిటీ కమిషనర్ ఎ. శ్రీనివాస రెడ్డి ట్రాఫిక్ విభాగం సహాయ పోలీసు కమిషనర్ బి. శ్రీనివాసులు ఖమ్మం కార్పొరేషన్ 48వ డివిజన్ కార్పొరేటర్ టి.గోవిందమ్మ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ,గత మూడు దశాబ్దాలుగా గ్రేస్ సర్వీస్ సొసైటీ సమాజంలోని నిరుపేదలు, పేద పాస్టర్లు వెనుకబడిన వర్గాల కోసం చేస్తున్న సేవలను ప్రశంసించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జాకోబు తనయుడు శామ్యూల్ జోసెఫ్ బృందం జాన్,రమేష్, కెన్నెత్, రెడ్డి,పుల్లారావు, సతీష్ , సైదులు లు సమర్థవంతంగా నిర్వహించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# విధి నిర్వహణలో ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి: ఆర్టీసీ డిఎం
– ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, నగదు అందజేత – ఆర్టీసీ డిఎం ఊటుకూరి సునీత



**సత్తుపల్లి డిసెంబర్30(ప్రజా జ్యోతి)** ఉద్యోగులు విధి నిర్వహణలో ఇష్టంతో పని చేయాలని, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత తెలియజేశారు. మంగళవారం సత్తుపల్లి డిపో గ్యారేజ్ నందు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతో పాటు,నగదును అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి, గుర్తింపు తెచ్చుకునే విధంగా ప్రయత్నం చేయాలని ఆమె సూచించారు. ఉద్యోగులు కష్టపడి కాకుండా, ఇష్టంతో పనిచేయాలని ఆమె సూచించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఎక్కువ ఆదాయం తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఈ సందర్భంగా ఆమె ఉద్యోగులకు సూచించారు. సత్తుపల్లి డిపోలో నవంబర్ 2025లో అత్యధిక ఆదాయం, అత్యధిక కే ఎం పి ఎల్ తెచ్చిన వారిని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి, నగదు పురస్కారంతోపాటు ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది అని అన్నారు. అత్యధిక ఆదాయం తెచ్చిన వారిలో ఎక్స్ప్రెస్ విభాగమునందు యాదగిరి, ఎం నరేంద్ర, కే సైదులు పల్లె వెలుగు విభాగం లో టీ.గోపి,టి.వి. రావు,పి. వి.సుబ్బారావు, డ్రైవర్ విభాగంలో వి.వి. రమణ, పి. రాజేష్, ఎస్వీ రావు ఉన్నారు. వీరితోపాటు అత్యధిక ఆయిల్ సేవ్ చేసిన డ్రైవరులు వి హనుమంతరావు, కే నరేష్ లను ఈ సందర్భంగా అభినందించి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, ఏడీసీలు పి .అప్పారావు, బాల రావు, బాలస్వామి, కృష్ణారెడ్డి, కాంతారావు, టి ఐ లు కుద్దూస్, కిరణ్ బాబు వెంకటయ్య, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలి
– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – ప్రజల దరఖాస్తులను అనవసరంగా తిరస్కరించ వద్దు
– ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర నివేదిక అందించాలి – భూ సర్వే పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భూ సర్వే పనులపై మండలాల వారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భూ సేకరణ పూర్తి చేయడంలో సర్వే శాఖ కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్ని సైతం సర్వే సరిగ్గా చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు.మండలాల వారీగా సర్వేయర్ పని తీరుపై సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి రెగ్యులర్ గా రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అందించిన దరఖాస్తులలో అధికంగా తిరస్కరించడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దరఖాస్తులను తిరస్కరించే సమయంలో తప్పనిసరిగా కారణాలు ఉండాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.సర్వేకు సంబంధించి మండలాలకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న, చిన్న కారణాలకు ప్రజలు అందించిన దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.మండలాల్లో పెండింగ్ ఉన్న భూ సర్వే పనులు జనవరి 15 వరకు నిబంధనల వరకు ప్రకారం పూర్తి చేయాలని, ప్రస్తుతం భూ భారతిలో ఉన్న ప్రభుత్వ భూమి ఫీల్డ్ పొజిషన్ డి మార్క్ చేసి ఎంత అందుబాటులో ఉందో వివరాలు కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలంలో ప్రభుత్వ భూమి అధికంగా ఉన్న 5హా సర్వే నెంబర్లను తీసుకొని డి మార్క్ చేసి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి పరిధి, విస్తీర్ణం, ఆక్రమణలకు గురైన భూమి, ఎంత ఆక్రమణకు గురైంది వాటి వివరాలతోహా జనవరి లోగా సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, మండల సర్వేయర్లు, సంబంధిత ధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గోవిందమ్మకు తెలుగు భాష సేవ స్ఫూర్తి జాతీయ పురస్కారం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం చెందిన రచయిత గన్నోజు గోవిందమ్మకు తెలుగు భాష సేవ స్ఫూర్తి జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆదివారం సాయంత్రం విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయం లో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు అడిషనల్ ఎస్పీ గోసాల చారిటబుల్ ట్రస్ట్ డా. జిమురళీకృష్ణ విశ్రాంతి సీనియర్ అధికారి డా. జి కొండలరావుడాక్టర్ జి జగదీశ్వర్ రావు న్యాయవాది హైదరాబాద్ డా.జి జగదీశ్వర్ రావు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డేవిడ్ రావు రిటైర్డ్ పోలీస్ అధికారి వి డి ఎం ప్రసాద్,చేతుల మీదుగా గన్నోజు గోవిందమ్మకు తెలుగు భాష సేవ స్ఫూర్తి జాతీయ పురస్కారం జాతీయ పురస్కారం అందజేశారు .ఖమ్మంరచయితలు కళాకారులు ఉద్యోగులు పలువురు గోవిందమ్మకు అవార్డు అందజేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం
– బాల్యమిత్రుడు మృతి చెందడంతో చలించిపోయారు పూర్వ విద్యార్థులు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** తనతోపాటు చదువుకున్న బాల్యమిత్రుడు మృతి చెందడంతో చలించిపోయారు పూర్వ విద్యార్థులు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలనుకున్నారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని ఈ మేరకు రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినకొండ రవి (40)కుటుంబానికి మంగళవారం రూ.17,000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాల్య మిత్రులు (2000-01 ) పదో తరగతి బ్యాచ్ స్నేహితులు వాట్సప్ వేదికగా ఒకరికొకరు చర్చించుకుని తోచిన ఆర్థిక సహాయం పూర్వ విద్యార్థులు అందించారు. భార్య కుమారుడు, కుమార్తె స్నేహితుని కి కుటుంబానికి అండగా నిలవడంతో పలువురు వీరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటేరు నర్సిరెడ్డి, కొల్ల పిన్ని శంకర్, నాగళ్ళ రమణ, దూదిపాల శ్రీనివాస్, పావురాల ఉషా బాబు, పోతనబోయిన దుర్గారావు, మోహన్ రెడ్డి,ప్రవీణ్ ప్రవీణ్ రెడ్డి, నాగమణి, సొందుబి, లింగయ్య, ఇనపాల రాజశేఖర్,వెంకటేశ్వర్లు, రాంబాబు, నరేష్, నాగరాజు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి దయ ప్రజలపై ఉండాలి
– ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన




**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):** గ్రామ ప్రజలపై రాములోరి దయ ఎల్లప్పుడూ ఉండాలని సర్పంచ్ పూనెం సూరమ్మ ఆకాంక్షించారు. మండలంలోని పాయకారి యానాంబైలు గ్రామంలో సీతారామాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామస్తుల సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూరమ్మ మాట్లాడుతూ,గ్రామంలో సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు. రాములోరి కృపతో గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. పంచాయతీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.అందరి భాగస్వామ్యంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి, ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ శుభకార్యంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని గ్రామస్తులు తెలిపారు.

# వైభవంగా ఉత్తర ద్వార దర్శనం
– అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో భక్తుల సందడి



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కూడా ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులకు ఆలయాల్లోకి ప్రవేశం కల్పించి ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించారు. మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రెండు ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ పూజలు నిర్వహించగా స్వామివారు అత్యంత శోభాయమానంగా దర్శనమిచ్చారు. ఉదయం 9 గంటల తర్వాత స్వామివారి ఊరేగింపు వాయిద్యాలు, తాళమేళాలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా కేరళ వాయిద్యాలు, నృత్యాలు ప్రదర్శించగా అవి భక్తులను, గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తి వాతావరణం నెలకొని, భక్తులు భజనలు, నామస్మరణలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సవంగా మార్చారు. ఊరేగింపులో పాల్గొన్న భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి ఆశీస్సులు పొందారు.ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సమన్వయంతో ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. భక్తుల భద్రత కోసం స్వచ్ఛంద సేవకులు సేవలందించారు.





# మాట తప్పని వార్డు మెంబర్
బానోత్ రాంప్రసాద్



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):** కొత్త సంవత్సరానికి తనను గెలిపించిన వార్డులో వెలుగులు నింపాలని.పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీ 8వ వార్డు మెంబర్గా ఎన్నికైన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చర్యలు ప్రారంభించినట్లు బానోత్ రాంప్రసాద్ తెలిపారు. స్థానిక ఎన్నికల 8వ వార్డు మెంబెర్ గా ప్రచార సమయంలో చేసిన వాగ్దానాల మేరకు వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి,వీధి దీపాలు, త్రాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్య పనులు మెరుగుదలపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కారం చూపడమే తన ప్రాధాన్యత అని ఆయన అన్నారు.అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని,అందరి సహకారంతో 8వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని బానోత్ రాంప్రసాద్ స్పష్టం చేశారు.



# దేవదేవుని ఆశీస్సులతో నియోజకవర్గం లోని ప్రజలు,రైతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలి

## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల, 30, డిసెంబర్ ( ప్రజా జ్యోతి): అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయిన వైకుంఠ వాసుడు, అ దేవదేవుని ఆశీస్సులతో నియోజకవర్గం లోని ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, అలాగే రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని మంచిర్యాల ఎమ్మెల్యే





కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఆయన సతీమణి ,మాజీ డిసిసి అధ్యక్షురాలు కే సురేఖ లు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పండితులు వారికి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆ దేవుడిని కోరారు. ముక్కోటి ఏకాదశి కావడంతో ఈ ఆలయం వద్ద భక్తులతో కిటికీలాడింది. కిలోమీటర్ల పొడవునా భక్తులు మహిళలు ,ఉరుసులు నిలబడి ఓపిగ్గా దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక దర్శనం క్యూలో కూడా భక్తుల రద్దీ కనిపించింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడిగూడ ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ సస్పెన్షన్

## ఐటిడిఏ పిఓ యువరాజ్ మార్మాట్

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి): విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం మేడిగూడ ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ ఆర్. స్వర్ణలతను సస్పెండ్ చేస్తూ ఐ టీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఆఫీ సర్ (పీఓ) యువరాజ్ మార్మా ట్ ఆదేశాలు జారీ చేశారు. పా ఠశాలలో



విద్యార్థులకు అం దించాల్సిన భోజనాన్ని నిర్దేశిత మెనూ ప్రకారం అందించకపోవ డం, భోజన నాణ్యత లోపించ డం, కొన్ని సందర్భాల్లో విద్యా ర్థులకు సరిపడా భోజనం ఇవ్వ కపోవడం వంటి అంశాలపై ఉ న్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై నిర్వ హించి న ప్రాథమిక విచారణలో ఆరో పణలు నిజమని తేలినట్లు అ ధికారులు తెలిపారు. అ దేవి ధంగా, పాఠశాల హాజరు పట్టిక లో వాస్తవానికి కంటే ఎక్కువ మంది విద్యార్థుల హాజరును నమోదు చేయడం ద్వారా ప్ర భుత్వ నిధుల దుర్వినియోగా నికి ప్రయత్నించినట్లు కూడా గుర్తించారు. ఈ మొత్తం వ్యవ హారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్న ప్రాజెక్ట్ అధికారి హె డ్‌మాస్టర్ ఆర్. స్వర్ణలతను త క్షణమే సస్పెండ్ చేయాలని ని ర్ణయించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేదని, వి ద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు పోషకాహారం అందిం చడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఈ సందర్భంగా పీఓ స్ప ష్టం చేశారు.

# తెలంగాణ అసెంబ్లీ బీఆర్ఎస్ లీడర్ల నియామకం

మొదటిపేజీ తరువాయి..

సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్ఎస్ ఎ÷–లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది.

కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.

# విద్యార్థుల సౌకర్యార్థం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 30, డిసెంబర్ ( ప్రజా జ్యోతి): విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలలలో



చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉ పాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతిగదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన



సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని ఉ పాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు తప్పని తిప్పలు

## యూరియా కావాలంటే.. 'లాడిస్' కొనాల్సిందే!

## లింకు దంత రైతుల నిలువు దోపిడి.. పట్టించుకోని అధికారులు

నెక్కొండ, డిసెంబరు 30(ప్రజా జ్యోతి) నెక్కొండ మండలంలో ఎరువుల




విక్రయదారులు అన్నదాతల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అదనపు దోపిడీకి తెరలేపారు. ప్రస్తుతం సాగు పనులు ఊపందుకోవడంతో పంటలకు యూరియా వినియోగం పెరిగింది. ఇదే అదనుగా భావిస్తున్న ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. యూరియా బస్తా కావాలంటే దానితో పాటు సంబంధం లేని మందులను విక్రయిస్తూ పెట్టుబడి భారం పెంచుతున్నారు.

### బలవంతపు విక్రయాలు.. బెంబేలెత్తుతున్న రైతులు

సాధారణ యూరియా కోసం దుకాణాలకు వెళ్తున్న రైతులకు 'లాడిస్' లింక్ నిబంధన శాపంగా మారింది. ఒక బస్తా యూరియాతో పాటు తప్పనిసరిగా లాడిస్ కొనాల్సిందే లేదంటే నిల్వలు లేవని యజమానులు తెగేసి చెబుతున్నారు. కేవలం నానో మాత్రమే కాకుండా లాడిస్, నీలమందు, గడ్డిమందు వంటి అదనపు మందులను కూడా అంటగడుతున్నారు. దీనివల్ల రైతుపై అదనంగా వందల రూపాయల భారం పడుతోంది. వ్యాపారులు సాకులు చెబుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

### అధికారుల పర్యవేక్షణ శూన్యం

మండల కేంద్రంతో పాటు ప్రధాన గ్రామాలలోని విక్రయ కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. లైసెన్స్ ఉ న్న దుకాణాల్లోనే బహిరంగంగా నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కృత్రిమ కొరత సృష్టించి యూరియాను బ్లాక్ మార్కెట్‌కు





తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా ఉన్న ఎరువుల నిల్వలపై అధికారులు వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమేస్పందించి పారదర్శకంగా యూరియా పంపిణీ జరిగేలా చూడాలని. అదనపు మందులను బలవంతంగా విక్రయించే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని. పంపిణీ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు ఎరువులు అందేలా ఏర్పాటు చేయాలని. అధికారులు నిర్లక్ష్యం వీడి తనిఖీలు చేపట్టకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని నెక్కొండ రైతులు హెచ్చరిస్తున్నారు.

# నాగోబా జాతర ఏర్పాట్లు పూ ర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు పొరుగు రాష్ట్రాల నుం చి లక్షలాది మంది భక్తులు తర లివచ్చే చారిత్రక కేస్లాపూర్ నా గోబా జాతరను ఘనంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారుల ను



ఆదేశించారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లోని నాగోబా దేవాలయం ద ర్బార్ సమావేశ మందిరంలో జాతర ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమన్వయ సమావే శం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే జనవరి 18 న మహా పూ జతో జాతర ప్రారంభమవు తుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు మహారా ష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో సం దర్శకులు వస్తారని అంచనా వేస్తూ, భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిం చాలని, దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడా లని అధికారులకు స్పష్టం చేశా రు. తదుపరి సమీక్షా సమావే శం లోగా ఆయా శాఖల అధికా రులు ఏర్పాట్లు పూర్తి చేయాల ని ఆదేశించారు. ఆలయ పరి సరాల్లో హైమాస్ట్ విద్యుత్ దీ పాలు అమర్చాలని, ఆలయా న్ని విద్యుత్ దీపాలతో అలంక రించాలని, పారిశుద్ధ్యంపై ప్ర త్యేక దృష్టి సారించాలని సం బంధిత అధికారులను ఆదే శించారు. రోడ్లు, తాగునీటి సౌ కర్యం, టాయిలెట్లు, అత్యవస ర వసతులకు సంబంధించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి



చేయాలన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడు తూ, నాగోబా జాతరకు వచ్చే గిరిజనులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా పకడ్బందీ గా ఏర్పాట్లు చేస్తామన్నారు. మన రాష్ట్రంతో పాటు మహా రాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తు లు భారీగా వస్తున్నందున ట్రా ఫిక్ అంతరాయం కలగకుండా బారికేడ్లు, గట్టి బందోబస్తు ఏ ర్పాటు చేస్తామని వివరించా రు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్ మాట్లాడు తూ ముత్నూరు, హార్కాపూర్ తదితర రహదారులను సరి చే యాలని, అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చే యాలని కోరారు. అంతకు ముందు కలెక్టర్, ఎస్పీ, పీఓలు నాగోబా ఆలయంలో ప్రతిమ ను దర్శించుకుని, ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అనంత రం జాతర ప్రాంగణం, దర్బార్, కోనేరు ప్రాంతాలను కలెక్టర్ ప రిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమా వేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, శిక్షణ ఐపీఎస్ రాహుల్ పంత్, ఆలయ కమిటీ సభ్యు లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ.. టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు మంగళవారం సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జీవో 252 ని సవరించాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. స్పోర్ట్స్, కల్చరల్, ఫీచర్ ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రిపోర్టర్లతోపాటు డెస్క్ జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు ఉంటాయని, డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలు పడొద్దని ఆయన చెప్పినట్లు తెలిసింది. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తానని కూడా చెప్పినట్లు సమాచారం. జర్నలిస్టులకు ఇబ్బంది లేకుండా జీవో 252ను సవరిస్తామని మంత్రి చెప్పనట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే నోటిఫఙకేషన్ త్వరాలో వెలువడనున్న తరుణంలో ఆలస్యం కాకుండా ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ల గడవును మరో రెండు నెలలు పెంచారు. ఈ మేరకు సమాచారశాఖ ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగిస్తూ సమాచారశాఖ కమిషనర్ ప్రియాంక ప్రకటన విడుదల చేశారు.

# బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

మొదటిపేజీ తరువాయి..

బజేంద్ర బిశ్వాస్ (42)ను అతడి సహోద్యోగి కాల్చి చంపినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. సోమవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తాము ఇద్దరం ఫ్యాక్టరీ బారక్‌లో సరదాగా మాట్లాడుకుంటున్న సమయంలో భద్రత కోసం ఉపయోగించే తుపాకీని బిశ్వాస్ వైపు గురిపెట్టానని..అనుకోకుండా చేయి ట్రిగర్‌కు తాకడంతో తుపాకీ పేలి, బుల్లెట్ అతడికి తగిలిందని నోమన్ మియా పేర్కొన్నాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నోమన్ మియాను అరెస్టు చేశారు. బిశ్వాస్ మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న అల్లర్లలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై అల్లరిమూకలు దాడి చేసి హత్య చేశాయి. అది మరవకముందే ఇటీవల మరో హిందూ యువకుడిని రాజ్‌బరి జిల్లా పంగ్షా సర్కిల్‌లో గ్రామస్థులు కొట్టి చంపారు. తాజాగా మరో హత్య జరగడంతో ఆ దేశంలో హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# రేవంత్ రెడ్డి జల ద్రోహి



మొదటిపేజీ తరువాయి..

ఫేక్ రాజకీయాలు చేయడం లేదని స్పష్టం చేశారు. తెలంగాణతో ఉన్న అనుబంధంతోనే తాను ఇలా మాట్లాడుతున్నానని చెప్పుకొచ్చారు హరీశ్‌రావు. తెలంగాణ జలదోపిడికి సూత్రదారి ఆదిత్య నాథ్ దాస్ అని ఆరోపణలు చేశారు. తెలంగాణ ద్రోహి ఆయనేనని ఆక్షేపించారు. ఆదిత్య నాథ్ దాస్‌ను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ఎంత ధైర్యమని నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ అనుమతి రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేద్దామని హరీశ్‌రావు సూచించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967